# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499



ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 27 | మంగళవారం 28-01-2025 | పేజీలు : 12 | వెల-6


## అమెజాన్...
## ఇలాగైతే ఎలా...?

అమెజాన్ లో గిఫ్ట్ కార్డుల అంశంపై స్పందించిన పవన్

గిఫ్ట్ కార్డుల్లో డబ్బు జమ చేయడం ఈజీయేనని వెల్లడి

కాలపరిమితి ముగిసిన గిఫ్ట్ కార్డుల నుంచి డబ్బు రికవరీ చేయడం కష్టమని వివరణ

ఈ విషయంలో అమెజాన్ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి




ప్రముఖ ఈ-కామర్స్ పోర్టల్ అమెజాన్ లో గిఫ్ట్ కార్డుల అంశంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. అమెజాన్ గిఫ్ట్ కార్డుల్లో డబ్బు జమ చేయడం చాలా సులభమైన ప్రక్రియ అని, జమ చేసేటప్పుడు ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. మీ క్రెడిట్/డెబిట్ కార్డు వివరాలు కానీ, లేదా యూపీఐ సమాచారం కానీ ఎంటర్ చేస్తే సరిపోతుందని పేర్కొన్నారు. కానీ, కాలపరిమితి ముగిసిపోయిన గిఫ్ట్ కార్డ్ నుంచి డబ్బులు వెనక్కి తీసుకోవడమే అసలు సమస్య అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

-మిగతా 2లో

## ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల్లో ప్రజల అభిప్రాయాలపై సీఎం చంద్రబాబు సమీక్ష

ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల నుంచి అభిప్రాయసేకరణ

10 అంశాల ప్రాతిపదికన

ఐవీఆర్ఎస్, వివిధ రూపాల్లు సర్వే

అవినీతిపైనా సర్వేలో ఫిర్యాదులు




దావోస్ లో వాణిజ్య పర్యటన ముగించుకుని వచ్చిన సీఎం చంద్రబాబు మళ్లీ పరిపాలనలో నిమగ్నమయ్యారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై ప్రజల అభిప్రాయం ఎలా ఉందన్న దానిపై తాజాగా సమీక్ష నిర్వహించారు. లబ్ధిదారుల నుంచి సేకరించిన వివరాల మేరకు ఆయా శాఖల పనితీరుపై ఈ సమీక్షలో చర్చించారు. 10 అంశాలను ప్రాతిపదికగా తీసుకుని ఐవీఆర్ఎస్, వివిధ రూపాల్లో అభిప్రాయాలు సేకరించారు. సామాజిక పెన్షన్లు, దీపం పథకం, అన్న క్యాంటీన్, ఉచిత ఇసుక సరఫరా, ధాన్యం సేకరణ, ఆసుపత్రులు, దేవాలయాల్లో సేవలపై వివిధ రూపాల్లో సేకరించిన సమాచారాన్ని నేటి సమావేశంలో సమీక్షించారు. పెన్షన్ల పంపిణీపై 90.2 శాతం మంది లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేసినట్టు ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా గుర్తించారు. ధాన్యం సేకరణలో 89.92 శాతం మంది రైతులు సంతృప్తి చెందినట్టు వెల్లడైంది. దేవాలయాల్లో దర్శనాలపై 70 శాతం మంది భక్తులు సంతృప్తి వ్యక్తం చేయగా... ఆసుపత్రుల్లో డాక్టర్లు, సిబ్బంది సేవలపై 35 శాతం ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేసినట్టు గుర్తించారు. ఇక... వివిధ పథకాల్లో ఉద్యోగుల నిర్లక్ష్యం, అవినీతిపై సర్వేల్లో ఫిర్యాదులు వచ్చాయి.

## జగన్ కు సుప్రీంకోర్టులో ఊరట

రఘురామ పిటిషన్ ను తోసిపుచ్చిన సుప్రీం ధర్మాసనం బెయిల్ రద్దు పిటిషన్ పై ప్రత్యేకంగా విచారణ అక్కర్లేదన్న కోర్టు




## డొనాల్డ్ ట్రంప్‌తో ఫోన్‌లో తొలిసారి మాట్లాడిన నరేంద్రమోదీ!

ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా ప్రమాణం చేశాక తొలిసారి ఫోన్ కాల్ ప్రియమిత్రుడితో మాట్లాడటం ఆనందంగా ఉందన్న మోదీ




## నారా దేవాన్ష్ వరల్డ్ రికార్డుపై పవన్ కల్యాణ్ స్పందన

చెస్ లో అదుత ప్రతిభ కనబరుస్తున్న నారా లోకేశ్ తనయుడు

ఇటీవల అత్యంత క్లిష్టమైన 175 పజిల్స్ పూర్తి చేసి వరల్డ్ రికార్డు

అభినందనలు తెలుపుతూ పవన్ ప్రకటన

2లో




ఏపీ మంత్రి నారా లోకేశ్ తనయుడు నారా దేవాన్ష్ ఇటీవల చెస్ క్రీడాంశంలో వరల్డ్ రికార్డు సాధించిన సంగతి తెలిసిందే. చెస్ క్రీడలో అత్యంత క్లిష్టమైన ప్రక్రియగా భావించే 175 పజిల్స్ ను దేవాన్ష్ అలవోకగా పూర్తి చేశాడు. దీనిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తాజాగా స్పందించారు. ఐటీ, హెచ్ఆర్డీ మంత్రి నారా లోకేశ్ గారి తనయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు గారి మనవడు నారా దేవాన్ష్ కేవలం 11 నిమిషాల 59 సెకన్లలోనే 175 చెస్ పజిల్స్

## యువగళం పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటా

పార్టీ ఏ బాధ్యత ఇచ్చినా క్రమ శిక్షణతో పనిచేస్తా

ఎన్డీయే ప్రభుత్వం 7 నెలల్లో రూ.6.33 లక్షల కోట్ల పెట్టుబడులు, 4.10 లక్షల ఉద్యోగాలు

స్థిరమైన ప్రభుత్వం వల్లే పెట్టుబడులు!

వైసీపీపై ఆ పార్టీ నాయకులకు నమ్మకం లేదు

చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు

5 ఏళ్లలో విశాఖలో 5లక్షల మందికి ఐటీ ఉద్యోగాలు!

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరగనివ్వబోమనే హామీకి కట్టుబడి ఉన్నాం

సాక్షి పత్రికపై పరువునష్టం కేసులో ఆలస్యమైనా నిజం గెలుస్తుంది!

విశాఖలో విలేకరుల సమావేశంలో మంత్రి నారా లోకేష్

2లో



విశాఖపట్నం: చీఫ్ బ్యూరో జనవరి 27 పల్లె వెలుగు

## పర్యాటకంలో 1,217 కోట్ల పెట్టుబడులు

విశాఖలో ప్రాంతీయ పెట్టుబడిదారుల సదస్సు

8 సంస్థలతో ప్రభుత్వం ఒప్పందాలు

అందుబాటులోకి 825 హొటల్ గదులు

2,667 మందికి ఉపాధి అవకాశాలు

క్రూయిజ్ హబ్‌గా విశాఖ: మంత్రి దుర్గేశ్

పర్యాటక రంగానికి పరిశ్రమ హెూదా

ఇతర పరిశ్రమలకు మాదిరిగానే రాయితీలు

2లో




విశాఖపట్నంలో నోవోటెల్‌లో సోమవారం నిర్వహించిన ప్రాంతీయ పర్యాటక పెట్టుబడిదారుల సదస్సులో ఎనిమిది సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది.

తెలంగాణ ప్రతినిధి పల్లె వెలుగు



## అన్నదాతల ఖాతాల్లో రైతు భరోసా

**4,41,911 మంది అకౌంట్లలో 593 కోట్లు జమ**

ఎకరాకు రూ. 6 వేల చొప్పున వేసిన సర్కారు

డబ్బు జమైనట్టు కర్షకులకు మెస్సేజ్‌లు

నిన్న పథకాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్

9,48,333 ఎకరాల భూమికి పెట్టుబడి సాయం



రాష్ట్ర వ్యాప్తంగా రైతు భరోసా పథకం ప్రారంభమైంది. నిన్న సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇవాళ ఉదయం నుంచి రైతుల ఖాతాల్లో ఎకరాకు రూ. 6 వేల చొప్పున పెట్టుబడి సాయం జమవుతోంది. ఇవాళ 9,48,333 ఎకరాల భూమికి సంబంధించి 4,41,911 మంది అకౌంట్లలో 593 కోట్ల రూపాయలు జమయ్యాయి. ఇవాళ ఉదయం నుంచి డబ్బులు జమ చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో రైతులు తమ సెల్ ఫోన్ మెస్సేజ్ లు చెక్ చేసుకుంటూ గడిపారు.

# యువగళం పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటా

యువగళం పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటానని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సాక్షి పత్రికపై పరువు నష్టం కేసులో విశాఖ 12వ అదనపు జిల్లా న్యాయస్థానంలో క్రాస్ ఎగ్జామినేషన్ కు మంత్రి హాజరయ్యారు. వ్యక్తిగత కారణాలతో సాక్షి తరపు న్యాయవాది కోర్టుకు హాజరుకాకపోవడంతో విచారణ ఫిబ్రవరి 28కి వాయిదా పడింది. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. 2019లో బ్లూమీడియా పత్రిక సాక్షిలో నాపై అసత్య కథనాలతో వార్త ప్రచురించారు. నేను మంత్రిగా ఉన్న సమయంలో చిరుతిళ్లకు రూ.25లక్షలు ఖర్చుపెట్టారని దుష్ప్రచారం చేశారు. నేను లీగల్ నోటీసులు ఇవ్వడం జరిగింది. ఆధారాలు లేకుండా వార్త ప్రచురించారని, నా పరువుకు భంగం కలిగిందని, క్షమాపణలు చెప్పాలని, పత్రికలో వివరణ ఇవ్వాలని నేను డిమాండ్ చేశాను. ద వీక్ పత్రిక క్షమాపణ చెబుతూ రీజాయిండర్ కూడా ఇచ్చారు. సాక్షి పత్రిక మాత్రం పదేపదే అబద్దాలు చెబుతూ దానిని నిజం చేయాలని చూస్తోంది. అందుకే ఐదేళ్ళుగా న్యాయ పోరాటం చేస్తున్నాను. ఎన్నిసార్లైనా నేను కోర్టుకు వస్తా. మంత్రి హోదాలో వచ్చిన నేను పార్టీ ఆఫీసులో బస్సులో నిద్రించి, నా సొంత డబ్బునే ఖర్చుచేస్తున్నాను. ఒక్క వాటర్ బాటిల్ కూడా ప్రభుత్వం నుంచి తీసుకోవడం లేదు. ప్రభుత్వంపై ఆధారపడకూడదని నా తల్లి నేర్పించారు. ఈ కేసును లాజికల్ ఎండ్ కు తీసుకెళ్తాను. ఎన్నిసార్లు వాయిదా వేసినా వస్తాను. ఎందుకంటే నేను తప్పుచేయలేదు. ఆలస్యమైనా నిజం గెలుస్తుందని నేను బలంగా నమ్ముతున్నాను.

**యువగళం పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటా** నేను స్టాన్ ఫోర్డ్ లో ఎంబీయే చేశా. వై స్టాన్ ఫోర్ట్ ఎంబీయే అనే ప్రశ్న ఉంటుంది. ప్రైవేటు రంగం నుంచి ఏదో ఒక సమయంలో రాజకీయాల్లోకి వస్తాను, అందుకే స్టాన్ ఫోర్డ్ ఎంబీయే ప్రిఫర్ చేస్తున్నాని చెప్పాను. తర్వాత నాకు అర్థం అయింది ఏంటంటే స్టాన్ ఫోర్డ్ ఎంబీయే బిజినెస్ కు మంచిదని, పాదయాత్ర రాజకీయం కోసం. రాజకీయాల్లో ఎంబీయే పాదయాత్ర. ప్రజలకు దగ్గరంగా ఉంటాం. ప్రజాసమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నాం. యువగళం పాదయాత్రలో ఒక్కో హామీని నిలబెట్టుకుంటున్నాం. ఇచ్చిన ప్రతిహామీ నిలబెట్టుకుంటాం. యువగళం పాదయాత్ర తర్వాత నిరంతరం ప్రజల్లో ఉండాలనేది నా కోరిక. అందుకే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నా. వారి సమస్యలు పరిష్కరిస్తున్నాం.

**చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు** తల్లి, చెల్లిపైనే జగన్ రెడ్డికి నమ్మకం లేదు. ఇక పార్టీలో ఉన్న నాయకులకు ఏం నమ్మకం ఉంటుంది? డబ్బుల కోసం పార్టీనే అమ్మేస్తారు. అది నిజం అవుతోంది. వైసీపీలో ఒక్కొక్కరు రాజీనామా చేస్తున్నారు. చట్టాన్ని ఉల్లంఘించిన నేతలు, అధికారులను వదిలిపెట్టేదిలేదు. దర్యాప్తు జరుగుతోంది. జరగనివ్వండి, త్వరలోనే అన్ని బయటకు వస్తాయని భావిస్తున్నా. కాకినాడ పోర్టును అడ్డగోలుగా, తుపాకీ పెట్టి లాక్కున్నారు. రూపాయిని ఆరుపైసలు పెట్టి విజయసాయిరెడ్డి కొట్టేశారు. కేసు పెట్టడం జరిగింది. ఈడీ కూడా విచారిస్తోంది. విశాఖలో భూకబ్జాలపైనా చర్యలు తీసుకుంటాం. గత ప్రభుత్వ అక్రమాలపై ఒకేసారి దర్యాప్తు చేస్తే లా అండ్ ఆర్డర్ కు ఇక పోలీసులు ఉండరు. గాలి కూడా అమ్మేశారు. విచారణ పకడ్బందీగా చేయాల్సి ఉంది. ఒక్కొక్కటిగా చేస్తున్నాం. ఇది కక్షసాధింపు కాదు.

**ఎన్డీయే ప్రభుత్వం 7 నెలల్లో రూ.6.33 లక్షల కోట్ల పెట్టుబడులు, 4.10 లక్షల ఉద్యోగాలు** అమర్ నాథ్ రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు దావోస్ నుంచి ఎన్ని పెట్టుబడులు తీసుకువచ్చారో చెప్పాలి? ఎన్డీయే ప్రభుత్వం 7 నెలల్లో రూ.6,33,568 కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చింది. 4,10,128 మందికి ఉద్యోగాలు వస్తాయి. బాబు గారు 1997 నుంచి దావోస్ కు వెళ్తున్నారు. దావోస్ లో ఎప్పుడూ ఒప్పందాలు చేసుకోరు. చర్చిస్తాం. వారి ఆసక్తిని బట్టి ఒప్పందాలు చేసుకుంటాం. ఆర్సెల్లర్ మిట్టల్ తో మేం ఒప్పందం చేసుకోలేదు. ఎంవోయూ ఎందుకు.. డైరెక్ట్ గా వర్క్ లోకి వెళ్దామని వారు చెప్పారు. దీనికి మమ్మల్ని తప్పుబడతారా? వారిని అన్ని అనుమతులు ఇచ్చాం. భూమి కేటాయింపులు చేస్తాం. 6,7 నెలల్లో పనులు ప్రారంభించే లక్ష్యంతో పనిచేస్తాం. ఇవన్నీ వైసీపీ హయాంలోనే వస్తే ఎందుకు శంకుస్థాపనలు చేయలేదు? వైఎస్ వల్లే కియా మోటార్స్ వచ్చిందని వైసీపీ నేతలు దుష్ప్రచారం చేశారు. టీసీఎస్ క్రెడిట్ తీసుకునేందుకు కూడా ప్రయత్నించారు. నేను వెళ్లి మాట్లాడి టీసీఎస్%ఓ% తీసుకువచ్చా.

**స్థిరమైన ప్రభుత్వం వల్లే పెట్టుబడులు వస్తాయి** మహారాష్ట్రలో స్థిరమైన ప్రభుత్వం ఉండడం వల్ల వారికి పెట్టుబడులు వస్తున్నాయి. స్థిరమైన ప్రభుత్వం వల్ల పారిశ్రామికవేత్తల్లో ఆత్మవిశ్వాసం నెలకొంటుంది. గతంలో దావోస్ లో జగన్ రెడ్డిని కలిసేందుకు ఓ పారిశ్రామికవేత్త ప్రయత్నిస్తే కలవబోమని చెప్పారని, టీడీపీ హయాంలో పెట్టుబడులు పెట్టడమే కారణమని సదరు వ్యక్తి చెప్పారు. అది వరల్డ్ రినోంట్ కంపెనీ. కనీసం వారి సమస్యలు పరిష్కరించేందుకు కూడా జగన్ రెడ్డి కాని, పరిశ్రమల మంత్రి కానీ కలవలేదు. నేను మంత్రి అయిన తర్వాత మొట్టమొదటి సారి ఐటీ కంపెనీలతో సమావేశం పెట్టాను. ప్రజలు కూడా ఆలోచించాలి. గుజరాత్ లో ఐదుసార్లు ఒకే ప్రభుత్వం ఉండటం వల్ల, మహారాష్ట్రలో కూడా అదే ప్రభుత్వం రావడం వల్ల పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారు. 2014 నుంచి 2019వరకు స్పీడ్ గా వెళ్లాం. తర్వాత బ్రేక్ పడింది. పీపీయేలను రద్దు చేశారు. ఒక రాజధాని కాదు.. మూడు రాజధానులని గేమ్ ఆడారు. దీనివల్ల ఏపీ ప్రజలు నష్టపోయారు. ప్రజలందరూ దీనిని గమనించాలి. మోడీగారు కానీ, సీఎం గానీ, నేను కానీ మళ్లీ ఎన్డీయే ప్రభుత్వం గెలవాల్సిన అవసరం ఉందని చెబుతున్నాం. జగన్ రెడ్డి మళ్లీ రాడని గ్యారంటీ అడుగుతున్నారు. అమర్ రాజా బ్యాటరీని ఎంతగా ఇబ్బంది పెట్టారో మనం చూశాం. ఏపీలోనే హయ్యస్ట్ టాక్స్ పేయర్ అమర్ రాజా. జగన్ రెడ్డి, అమర్ నాథ్ రెడ్డి వేధించారు. అమర్ రాజా బ్యాటరీ వల్ల ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగలేదు. వారి అన్ని జాగ్రత్తలు తీసుకుంటారు. అలాంటి వారిని ఇబ్బందిపెట్టారు. ఇంకెవరొస్తారు?

**ఆర్కే రోజాకు దావోస్ కు, జ్యూరిచ్ కు తేడా తెలియదు**ఒక్కో పారిశ్రామికవేత్తను ఒప్పించడానికి కష్టపడాల్సి వస్తోంది. కాగ్నిజెంట్ ను వారి పెవిలియన్ కు వెళ్లి కలిశాను. మన పిల్లల కోసం వెళ్లాను. త్వరలోనే విశాఖ, ఉత్తరాంధ్రకు మంచి న్యూస్ వస్తుంది. ఆర్కే రోజాకు దావోస్ కు, జ్యూరిచ్ కు తేడా తెలియదు. జ్యూరిచ్ లో తెలుగువారితో సమావేశమయినప్పుడు ఓ వ్యక్తి అడిగిన ప్రశ్నకు సమాధానంగా రెడ్ బుక్ గురించి మాట్లాడాను. దావోస్ లో మాట్లాడలేదు. రెడ్ బుక్ గురించి ఎందుకు వారికంత భయం?

**టీసీఎస్ 90 రోజుల్లో వస్తుంది** విశాఖలో టీసీఎస్ కు కావాల్సిన మౌలిక సౌకర్యాలు కల్పించడం జరిగింది. రాయితీలు కూడా త్వరలోనే విడుదల చేస్తాం. త్వరలోనే భూములు కూడా కేటాయిస్తాం. సమస్యలు ఏమైనా వాట్సాప్ ద్వారా పరిష్కరిస్తా. 90 రోజుల్లో టీసీఎస్ వస్తుంది. టెంపరరీగా ప్రారంభిస్తారు. బిల్డింగ్ కట్టేందుకు 2,3 ఏళ్లు పడుతుంది. 5 ఏళ్లలో విశాఖలో 5లక్షల మందికి ఐటీ ఉద్యోగాలు కల్పిస్తాం. 2014 నుంచి 19 వరకు ఎందుకోగానీ ఒక రెసిస్టెన్సీ ఉంది. ఇప్పుడు చాలా పాజిటివ్ గా ఉన్నారు. ఐటీ రంగంలో ఇప్పుడు నూతన ఆవిష్కరణలు వస్తున్నాయి. డీప్ టెక్నాలజీ, బిగ్ డేటా, ఏఐ వచ్చాయి. వీటిని అందిపుచ్చుకోవాలని భావిస్తున్నాం. ఇందులో భాగంగానే డేటా సిటీ గురించి చర్చించాం. ఇనోసీస్ వాళ్లు క్యాంపస్ వెతుకుతున్నారు. విప్రో వాళ్లు విస్తరణకు చూస్తున్నారు. టాప్ 100 కంపెనీలతో మేం మాట్లాడుతున్నాం. జీసీసీ(గ్లోబల్ కేపబిలిటీ సెంటర్) ఏర్పాటుకు కూడా క ృషిచేస్తున్నాం. మొదటి 500 కంపెనీలకు దేశంలో ఎవరూ ఇవ్వని విధంగా అతి తక్కువ ధరకు భూములు ఇస్తామని దావోస్ లో హామీ ఇచ్చాను. గతంలో హెచ్ సీఎల్ కు కూడా ఇదే విధంగా ఇచ్చాం. ఇప్పుడు విస్తరణ దిశగా వెళ్తున్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా స్టార్టప్ లకు సహకారం అందిస్తాం. పాయకరావుపేట-తుని ఎయిర్ పోర్ట్ పై కేంద్ర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడుతో మాట్లాడాల్సి ఉంది.

**విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరగనివ్వబోమనే హామీకి కట్టుబడి ఉన్నాం**

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరగనివ్వబోమనే హామీకి కట్టుబడి ఉన్నాం. ఎన్డీయే ప్రభుత్వం, ప్రజల దయ వల్ల మేం మాట్లాడగలుగుతున్నాం. దేశంలో అనేక ఉక్కు పరిశ్రమలు ప్రైవేటీకరణ జరుగుతుంటే విశాఖ ఉక్కును కాపాడుకోగలిగాం. ప్రజలిచ్చిన తీర్పు వల్లే ఇది సాధ్యమైంది. 7 నెలల్లో స్టెబిలిటీ కోసం రూ.1600 కోట్లు ఖర్చు పెట్టాం. ఇప్పుడు కేంద్రం నుంచి రూ.11వేల కోట్ల నిధులు తీసుకువచ్చాం. ఏపీ నుంచి రూ.2,500 కోట్లు ఇస్తున్నాం. గతంలో వాజ్ పేయి గారు రూ.1300 కోట్లు ఇచ్చారు. దేశం కోసం మనం తిరిగి ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఇదంతా ఈక్విటీ రూపంలో వస్తోంది. కష్టపడి దేశానికి తిరిగి చెల్లిద్దామని కోరుతున్నాం. కేప్టివ్ మైన్స్ అర్థంలేని వాదన. కేప్టివ్ మైన్స్ లేకుండానే ఎమ్ఎన్ డీసీతో టై అప్ అయి ఆర్సెల్లర్ మిట్టల్ పెట్టుబడులు పెడుతోంది కదా. కొంతమంది సీఈవోల వల్ల ఇబ్బందులు వచ్చాయి. పకడ్బందీగా చేయాల్సిన అవసరం ఉంది. విశాఖ ఉక్కును సెట్ చేస్తాం. లాభాల్లోకి తీసుకువస్తాం. నేను హైదరాబాద్ లో ఇల్లు కట్టుకున్నప్పుడు విశాఖ స్టీల్ నే వాడా. ఇప్పుడు అమరావతిలో కూడా విశాఖ స్టీల్ నే వినియోగిస్తాం.

**విద్యార్థులను ఇబ్బంది పెట్టే కాలేజీ యాజమాన్యాలపై చర్యలు** ప్రజల కోసం 3 నెలల్లో రుషికొండ భవనాలను ఓపెన్ చేస్తాం. విద్యాదీవెన విషయంలో పిల్లలకు ఎలాంటి ఇబ్బంది లేదు. డైరెక్టుగా కాలేజీల యాజమాన్యాలకే నిధులు చెల్లిస్తాం. కేంద్రం నుంచి నిధులు రావాల్సి ఉంది. లింకింగ్ విషయంలో ఇబ్బందులు ఉన్నాయి. త్వరలోనే నిధులు విడుదల చేస్తాం. విద్యార్థులను ఇబ్బంది పెట్టే కాలేజీ యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటాం. గత ప్రభుత్వం రూ.3వేల కోట్లు బకాయిలు పెట్టింది. మేం చెల్లిస్తాం.

**పార్టీ ఏ బాధ్యత ఇచ్చినా క్రమశిక్షణతో పనిచేస్తా** నన్ను తెలుగుదేశం పార్టీ కార్యకర్తగానే చూడండి. చంద్రబాబు గారు ఏ బాధ్యతలు ఇచ్చినా అహర్నిశలు కష్టపడి పనిచేస్తా. పార్టీని బలోపేతం చేస్తా. పార్టీకి చెడ్డపేరు మాత్రం తీసుకురాను. పాదయాత్ర చేశాను. పార్టీ ఏ బాధ్యత ఇచ్చినా క్రమశిక్షణతో పనిచేస్తా. ఒక వ్యక్తి మూడుసార్లు కంటే ఒక పదవిలో ఉండకూడదనేది నా వ్యక్తిగత అభిప్రాయం. నేను కూడా ఈ సారి జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉండకూడదని భావిస్తున్నా. గ్రామపార్టీ నుంచి పొలిట్ బ్యూరో వరకు పార్టీలో మూమెంట్ రావాలని, దీనిపై పెద్దలు నిర?యిస్తారని మంత్రి లోకేష్ చెప్పారు.

## పర్యాటకంలో 1,217 కోట్ల పెట్టుబడులు

వీటి ద్వారా రూ.1,217 కోట్ల పెట్టుబడులు వస్తాయని, వివిధ ప్రాంతాల్లో 825 హోటల్ రూమ్‌లు అందుబాటులోకి వస్తాయని, 2,667 మందికి ఉపాధి లభిస్తుందని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్, ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ, ఎండీ, వీసీ ఆమ్రపాలి వెల్లడించారు. విశాఖపట్నాన్ని క్రూయిజ్ హబ్‌గా అభివ ృద్ధి చేస్తామని, ఎంటర్‌టైన్‌మెంట్, టూరిజం రియల్ హబ్‌గా నగరం మారనుందని మంత్రి దుర్గేశ్ అన్నారు. రాబోయే ఐదేళ్లలో రాష్ట్రంలో పర్యాటకులకు 50 వేల గదులు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. పర్యాటక రంగాన్ని కూటమి ప్రభుత్వం పరిశ్రమగా గుర్తించిందని, పరిశ్రమలకు ఇచ్చే రాయితీలన్నీ వర్తింపజేయనున్నామని చెప్పారు. సింగిల్ విండో ద్వారా దరఖాస్తు చేసిన నెల రోజుల్లో అనుమతులు ఇస్తామన్నారు. హోటళ్లలో బార్ లైసెన్స్ ఫీజు రూ.66 లక్షలు పెట్టడం వల్ల వ్యాపారం జరగడం లేదని రాష్ట్ర హోటలియర్స్ అసోసియేషన్ తమ ద ృష్టికి తీసుకువచ్చిందని, ఆ విషయం సీఎం చంద్రబాబుకు వివరించగా, దానిని రూ.20 లక్షలకు తగ్గించడానికి అంగీకరించారని, త్వరలోనే ఉత్తర్వులు వస్తాయని మంత్రి తెలిపారు.హోటళ్లను లేట్ నైట్ వరకు తెరిచి ఉంచేందుకు కూడా అనుమతి ఇవ్వనున్నామని చెప్పారు. ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు అరకులోయలో నిర్వహించే 'అరకు చలి ఫెస్టివల్' పోస్టర్‌ను స్పీకర్ అయ్యన్నపాత్రుడు, అధికారులతో కలిసి మంత్రి ఆవిష్కరించారు. ఒప్పందాలన్నీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు సమక్షంలో జరిగాయి. కార్యక్రమంలో మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి, నెల్లిమర్ల ఎమ్మెల్యే నాగ మాధవి, పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, 150 మందివరకు పెట్టుబడిదారులు పాల్గొన్నారు.

టూరిజంలో ఆశించిన అభివ ృద్ధి లేదు: స్పీకర్ అయ్యన్న రాష్ట్రంలో పర్యాటక రంగం ఆశించిన స్థాయిలో అభివ ృద్ధి చెందడం లేదని, లోపాలను సరిదిద్దుకొని, సానుకూల ద ృక్పథంతో పెట్టుబడిదారులకు సహకరించాలని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సూచించారు. పెట్టుబడిదారుల సదస్సుకు ఆయన అతిథిగా వచ్చారు. అదుతేమైన విశాఖపట్నం దేశంలోని ఇతర పర్యాటక ప్రాంతాల స్థాయిలో అభివ ృద్ధి చెందడం లేదన్నారు. అంతా గోవా ఎందుకు వెళుతున్నారో అర్థం చేసుకోవాలన్నారు. పర్యాటకులు ఆశించేవి అందించినప్పుడే ఆదరణ లభిస్తుందన్నారు. లంబసింగికి రోజూ వేలాది మంది పర్యాటకులు వస్తున్నారని, వారికి సరైన వసతి, భోజనం, బస లేవన్నారు. ఏజెన్సీలో 1/70 చట్టం వల్ల ఇతరులు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావడం లేదన్నారు. కరా?టకలోని కూర్గ్‌లో కూడా ఏజెన్సీయేనని, మరి అక్కడ పెట్టుబడులు ఎలా సాధ్యమయ్యాయో అధికారులు తెలుసుకోవాలన్నారు.

## కైలాస మానస సరోవర యాత్ర పునరుద్ధరణకు భారత్-చైనా అంగీకారం




### అమెజాన్...

## ఇలాగైతే ఎలా...?

గిఫ్ట్ కార్డులో డబ్బు జమ చేయడానికి మాత్రం ఎక్కడా కష్టపడాల్సిన అవసరం లేదని, కానీ కాలం చెల్లిన గిఫ్ట్ కార్డు నుంచి డబ్బు రికవరీ చేయడం మాత్రం అత్యంత కష్టమైన ప్రక్రియ అని అభిప్రాయపడ్డారు. యూజర్లు కస్టమర్ కేర్ ను కాంటాక్ట్ చేయాలి... వారి పరిస్థితిని వివరించాలి... ఆ తర్వాత ఎంతో సంక్లిష్టమైన సుదీర్ఘమైన ప్రక్రియను పూర్తి చేయాలి అని పవన్ వివరించారు. "కాలపరిమితి ముగిసిన గిఫ్ట్ కార్డు నుంచి డబ్బును వెనక్కి తీసుకునే ప్రక్రియ ఎందుకు సులభంగా, సరళతరంగా ఉండకూడదు? గిఫ్ట్ కార్డులో మనం ఉపయోగించుకోకుండా ఉన్న బ్యాలెన్స్ ఆటోమేటిగ్గా మన ప్రధాన ఖాతాలోకి గానీ, అమెజాన్ అకౌంట్ కు లింక్ అయి ఉన్న బ్యాంకు ఖాతాలోకి గానీ ట్రాన్స్‌ఫర్ అయితే బాగుంటుంది. తద్వారా ఎంతో సమయం ఆదా అవడమే కాదు... యూజర్లు తమ గిఫ్ట్ కార్డుల్లోని నగదును కోల్పోకుండా ఉంటారు. ఈ-కామర్స్ వేదికలు తప్పనిసరిగా సులభతరమైన, పారదర్శకమైన, న్యాయమైన విధానాలను తీసుకురావాలి. యూజర్లకు కష్టం కలిగించని రీతిలో పరిష్కార మార్గాలు ఉంటే కోట్లాది మంది యూజర్లలో ఈ-కామర్స్ పోర్టళ్లపై నమ్మకాన్ని పెంచుతుంది. అందుకే, కోట్లాది మంది యూజర్లు ఎదుర్కొంటున్న గిఫ్ట్ కార్డుల సమస్యను పరిష్కరించేందుకు సులువైన మార్గాన్ని అన్వేషించాలని అమెజాన్ ను కోరుతున్నా" అంటూ పవన్ తన వ్యక్తిగత సోషల్ మీడియా ఖాతాలో పోస్టు పెట్టారు. అంతేకాదు, తన పోస్టుకు కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ను, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను కూడా ట్యాగ్ చేశారు.

## నారా దేవాన్ష్ వరల్డ్ రికార్డుపై పవన్ కల్యాణ్ స్పందన

పూర్తి చేసి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించినందుకు మనసూర్తిగా అభినందిస్తున్నానని తెలిపారు. చిన్న వయసులోనే చెస్ క్రీడాంశంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన దేవాన్ష్ భవిష్యత్తులో మరిన్ని రికార్డులు నెలకొల్పి గ్రాండ్ మాస్టర్ స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నానని పవన్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు డిప్యూటీ సీఎంవో ఓ ట్వీట్ చేసింది. నారా దేవాన్ష్ వరల్డ్ రికార్డు వీడియోను కూడా పంచుకుంది.

## అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప, చీఫ్ బ్యూరో జనవరి,27 పల్లె వెలుగు ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.

సోమవారం సభ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భగా మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ?ంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంత ృప్తి చెందేలా నిరీ?త గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారి నే వెళ్లాలని అర్జీదారుడు సంత ృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

తొలుత పిజిఆర్ఎస్ నోడల్ అధికారి, జడ్పి సీఈవో ఓబులమ్మ పిజిఆర్ఎస్ దరకాస్తు లపై ఆయా జిల్లా అధికారులతో సమీక్షించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని.. చాపాడు మండలం చిన్నగురువలూరు గ్రామానికి చెందిన ఎం. అనిత వితంతు పెన్షన్ మంజూరు చేయసలని అభ్యర్తించారు. కడప పాలెంపల్లి గ్రామానికి చెందిన డి. లక్ష్మీ తనకు ప్రభుత్వం వారిచే ఇంటి స్థలం ఇప్పించవలసిందిగా అభ్యర్తించారు. ఒంటిమిట్ట మండలం మాధవరం కు చెందిన కైప శ్రీధర్ తాము బ్రాహ్మణ కులమునకు చెందిన వారమని కర్మకాండములు జరుపుకొనుటకు 2 సెంట్ల స్థలం ఇవ్వవలసిందిగా కోరారు. బద్వేలు మండల కేంద్రానికి చెందిన పి. చిన్న మౌలాలి బాషా అట్లూరు మండలంలో వారుకోట గ్రామంలో మిస్ అయిన మా ఇండ్లను ఇంజినీరింగ్ అధికారులు తనిఖీ చేసి రిపోర్ట్ ప్రకారం భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వవలసిందిగా అభ్యర్తించారు.అట్లూరు మండలం వరికుంటకు చెందిన బి. వెంకట రమణ తమ వ్యవసాయ భూములు సోమశీల ముంపుకు గురైనవని ప్రభుత్వం నుండి ఇంటి స్థలం మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర్ నాయుడు, జడ్పి సీఈవో ఓబులమ్మ, జిల్లా వ్యవసాయశాఖ అధికారి నాగేశ్వరరావు, ఎస్డీసి వెంకటపతి, శ్రీనివాసులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర రాజకీయ చిత్రపటాన్ని మార్చేసిన యువనేత లోకేష్

## యువగళం పాదయాత్రకు రెండేళ్లు పూర్తి

### - నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

నంద్యాల ప్రతినిధి. జనవరి 27 .పల్లె వెలుగు ): అయిదేళ్ల వైసీపీ అరాచక పాలనపై సమరశంఖం పూరించి, రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పిన చారిత్రాత్మక యువగళం పాదయాత్ర ప్రారంభమై రెండేళ్లు పూర్తయిందని, రాష్ట్రంలో 5 కోట్లమంది ఆశలు, ఆశయాలను ప్రతిబింబిస్తూ కుప్పం శ్రీ వరదరాజస్వామి పాదాల చెంత నుంచి 2023 జనవరి 27వతేదీన పాదయాత్రగా ప్రజల్లోకి వెళ్లిన యువనేత నారా లోకేష్ యువగళంతో రాష్ట్ర రాజకీయ చిత్రపటాన్నే మార్చేశారని, ఉద్యోగాల్లేక నిరాశ, నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్న యువత ఒకవైపు... ఇంటినుంచి బయటకు వెళ్తే తిరిగి క్షేమంగా తిరిగివస్తామనే గ్యారంటీలేక భయాందోళనలతో మహిళలు మరోవైపు, అడ్డగోలు బాదుడుతో బతుకుభారంగా మారిన సామాన్య జనం, ఇంకోవైపు.. ఇలా అడుగడుగునా అభద్రతాభావం, నిరాశ, నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్న ప్రజలకు నేనున్నానంటూ యువనేత నారా లోకేష్ ఆనాడు జనంలోకి వెళ్లారని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. సోమవారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పత్రిక ప్రకటన విడుదల చేశారు.ఈ మేరకు ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని 11 ఉమ్మడి జిల్లాల్లో 97 అసెంబ్లీ నియోజకవర్గాలు, 232 మండలాలు, మున్సిపాలిటీలు, 2,097 గ్రామాల మీదుగా 226 రోజులపాటు 3132 కి.మీ.ల మేర యువగళం పాదయాత్ర సాగిందని . ప్రజల కష్టాలు వింటూ, కన్నీళ్లు తుడుస్తూ సాగిన యువగళం పాదయాత్ర ప్రజాచైతన్యంలో సంపూర? విజయం సాధించిందన్నారు.గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకలించి, ప్రజాప్రభుత్వాన్ని స్థాపించడంలో యువగళం కీలకపాత్ర పోషించిందని ఆమె వివరించారు.రాయలసీమలో రికార్డు సృష్టించిన యువగళం యాత్రను అడ్డుకునేందుకు ఎన్ని అడ్డంకులు సృష్టించినా తగ్గేదే లేదంటూ పట్టువదలని విక్రమార్కుడిలా లోకేష్ ముందుకు సాగిన తీరు టిడిపి కేడర్ లో నూతనోత్సాహాన్ని నింపిందని, ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి తూర్పుగోదావరి వరకు యువగళం పాదయాత్రను అడ్డుకునేందుకు ఆనాటి అధికారపార్టీ చేయని కుట్రలు మరచిపోలేనివి అన్నారు.అయినా ఉక్కు సంకల్పంతో యజ్ఞంలా సాగిన యువగళాన్ని అడ్డుకోవడం వైసిపి ముష్కరమూకల వల్లకాలేదని, చైతన్యానికి మారుపేరైన విజయవాడ వంటి నగరంలో ప్రజలు స్వఛ్ఛరేదంగా రోడ్లపైకి వచ్చి తెల్లవారుజాము 3.30వరకు ఎదురుచూడటం యువనేత లోకేష్ పై నెలకొన్న అభిమానంతోపాటు అప్పటి అరాచక ప్రభుత్వంపై నెలకొన్న వ్యతిరేకతకు అద్దం పట్టిందని, యువగళం పాదయాత్ర చిత్తూరు జిల్లా దాటకముందే రాష్ట్రంలో 108 అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో జరిగిన 3 ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుపార్టీ విజయదుందుభి మోగించడంతో అధికార పార్టీలో ప్రకంపనలు చెలరేగాయని, గతంలో ఏ నాయకుడు చేయని విధంగా రాయలసీమలో సుదీర్ఘ పాదయాత్రతో యువనేత లోకేష్ రికార్డు సృష్టించారని బైరెడ్డి శబరి వివరించారు.124రోజులపాటు 44 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 1587 కి.మీ మేర సీమలో యువగళం పాదయాత్ర కొనసాగిందని, అనుక్షణం ప్రజల్లో మమేకమవుతూ యువనేత పాదయాత్ర సాగిందని, రాయలసీమలో యువగళానికి లభించిన అపూర్వస్పందన ఆనాటి అధికారపార్టీ పెద్దలకు కంటిమీద కునుకులేకుండా చేసిందన్నారు.పాదయాత్రను అడ్డుకునేందుకు అధికార పార్టీ ఎన్ని ప్రయత్నాలు చేసినా ఉక్కుసంకల్పంతో సాగిన యువగళాన్ని అడ్డుకోవడం వారి తరం కాలేదన్నారు.హామీల అమలుదిశగా ప్రజాప్రభుత్వం అడుగులు సుదీర్ఘ యువగళం పాదయాత్రలో యువత, మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీల ఆకాంక్షలకు అనుగుణంగా యువనేత నారా లోకేష్ అనేక హామీలను ఇచ్చారని, ముఖ్యంగా సీమ ప్రజల కోసం కడపలో మిషన్ రాయలసీమ పేరుతో డిక్లరేషన్ ను ప్రకటించారన్నారు.యువనేత లోకేష్ పాదయాత్రలో ఇచ్చిన హామీలను ప్రతిబింబిస్తూ ఎన్ డిఎ కూటమి సూపర్ సిక్స్ పేరుతో మ్యానిఫెస్టో ప్రకటించిందని . పాదయాత్రలో యువనేత నారా లోకేష్ ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా



ప్రజాప్రభుత్వం అడుగులు వేస్తోందని, కొత్తప్రభుత్వం కొలువుదీరిన తొలిరోజునే మెగా డిఎస్సీ ఫైలుపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తొలి సంతకం చేశారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి గుర్తు చేశారు.అధికారంలోకి వచ్చాక యువతకు అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తానని యువనేత లోకేష్ ఇచ్చిన హామీ అమలుకు ప్రణాళికాబద్ధమైన కృషి జరుగుతోందని, ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడు నెలల్లోనే రూ.6.33 లక్షల కోట్ల పెట్టుబడులు, 4 లక్షలమందికి పైగా ఉద్యోగాలు కల్పించేందుకు ప్రముఖ కంపెనీలతో ఒప్పందాలు జరిగాయని, మంత్రి నారా లోకేష్ అవిశ్రాంత కృషితో ఆర్సెలర్స్ మిట్టల్ %ఉ% నిప్పాన్ స్టీల్స్, గూగుల్, టిసిఎస్, వీడియోకాన్ వంటి కంపెనీలు రాష్ట్రానికి క్యూకట్టాయి. యువగళం పాదయాత్రలో తాను ఇచ్చిన హామీల అమలుకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసిన యువనేత లోకేష్ ఇందుకోసం ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటుచేశారన్నారు. పోలీసు వలయాలు, పరదాల మాటున కాకుండా అనుక్షణం ప్రజల్లో ఉంటూ వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకునే వాడే ప్రజానాయకుడని ఆచరాత్మకంగా నిరూపిస్తున్న యువకెరటం నారా లోకేష్ నేటితరం రాజకీయ నాయకులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రశంశించారు.

# కృష్ణుడి, ఆంజనేయుడి కలయిక ఆంతర్యం ఏమిటి?



మంత్రాలయం జనవరి27 పల్లె వెలుగు త్రేతాయుగంలోని ఆంజనేయుడు, ద్వాపర యుగంలోని శ్రీక ృష?డు పలుమార్లు కలుసుకున్నారని మనలో చాలా మందికి తెలియదు. ఒకసారి క ృషా?ర్జునులు నదీ తీరానికి వాహ్యాళికి వెళ్లారు. అక్కడ పార్థుడు 'క ృషా?! శ్రీరాముడు గొప్ప విలువిద్యా ప్రవీణుడు కదా! తన ధనుర్విద్యతో సముద్రంపై వారధి నిర్మించాల్సింది కదా! మరి వానరమూక సాయంతో చెట్లు, రాళ్లతో ఎందుకు వంతెన నిర్మింపజేశాడు? అనడిగాడు. పార్థసారథి తన సహజ చిరునవ్వుతో 'నీ సందేహాన్ని తీర్చగలవాడు హనుమంతుడే' అంటూ ఆంజనేయుని స్మరించాడు. వెంటనే కపిశ్రేష'డు ప్రత్యక్ష మయ్యాడు. అర్జునుని సంశయాన్ని తీర్చమని సూచించాడు శ్రీక ృష?డు. అప్పుడు అంజనీసుతుడు 'అర్జునా! బాణాలతో ఈ నదిపై వంతెన కట్టి చూపించు' అని అడగ్గా.. వెంటనే అర్జునుడు నదిపై వారధి నిర్మించాడు. తక్షణం కపీంద్రుడు ఆకాశంలోకి ఎగిరి, ఆ వంతెన మీదికి దూకాడు. అది కాస్తా విరిగిపోయింది. అది చూసిన అర్జునుడు మరిన్ని బాణాలతో బలోపేతమైన వారధిని నిర్మించాడు. ఈమారు కూడా మారుతి దాని మీదకు దుమికాడు. అది కూడా విరిగిపోయింది. చివరిసారిగా మరింత దృఢమైన వంతెన నిర్మిస్తానని, అది గనుక విరిగితే అగ్నిప్రవేశం చేస్తానని శపథం చేశాడు. అప్పుడు శ్రీక ృష?డు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. ఈమారు నిర్మించిన వంతెన కింద శ్రీక ృష? పరమాత్ముడు కూర్మరూపం దాల్చి ఆధారంగా నిలిచాడు. రాయబారంలో సంధి నిమిత్తం కౌరవుల దగ్గరకు వెళ్లినప్పుడు క ృష?డు పలికిన మాటల్ని తిరుపతి వేంకట కవులు హ ృద్యంగా రాశారు. అందులో 'జెండాపై కపిరాజు..' అన్న పద్యం జనప్రియమైంది. దుర్యోధనుణి? ఉద్దేశించి శ్రీక ృష?డు– ధ్వజం మీద ఆంజనేయుణి? ఉంచి, తెల్లని గుర్రాల్ని కట్టి, కొరడాతో నేను రథం నడుపుతుంటాను. దాని మీద భూమ్యాకాశాలు దద్దరిల్లే విధంగా వింటి నారిని సారిస్తూ, గాండీవాన్ని ధరించిన అర్జునుడు సైన్యాన్ని చీల్చి చెండాడుతుంటాడు. అలాంటి పరిస్థితిలో నువ్వు సంధి కావాలని ఎంత మొర పెట్టుకున్నా పట్టించుకునే నాథుడు ఉండడు' అంటూ హెచ్చరిస్తాడు. అలా మహాభారతంలో ఆంజనేయుడి ప్రస్తావన వస్తుంటుంది. ఒక సందరరేలో ఆంజనేయుడు ద్వారకకు వచ్చి 'నేను సీతారాములను దర్శించాలి' అన్నాడు. అప్పుడు శ్రీక ృష?డు రుక్మిణితో నువ్వు సీతగా రూపం ధరించు. లేకుంటే ఆంజ నేయుడు మనల్ని విశ్వసించడు' అన్నాడు.

# ఆర్మీ జవాన్ దౌలత్ ఖాన్ కుటుంబానికి అండగా ఉంటాం



నంద్యాల బ్యూరో. జనవరి 27 .పల్లె వెలుగు ):24 సంవత్సరాలు దేశానికి సేవ చేసిన రిటైర్ ఆర్మీ జవాన్ దౌలత్ ఖాన్ మ ృతికి కారణమైన మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది మరియు మునిసిపల్ అధికారులు దీనిని తీవ్రంగా ఖండించిన నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని స్థానిక 6 వార్డు నందు నివాసం ఉంటున్న రిటైర్ ఆర్మీ జవాన్ దౌలత్ ఖాన్ కుటుంబాన్ని పరామర్శించి ,వారికి అండగా ఉంటామని తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. దౌలత్ ఖాన్ తన ఇంటి పన్ను మినహాయింపు విషయంలో మున్సి పాలిటీ నందు అర్జీ వేయ డం జరిగింది. మున్సి పల్ కౌన్సిల్ సమావేశం లో ఈ అర్జీ పై చర్చించి అప్రూవ్ ఇవ్వడం జరిగినది. ఈ అప్రూవ్ డాక్యుమెంట్ను వారికి అందజేయకుండా మధ్యలోని జూనియర్ అసిస్టెంట్ అయిన యుగంధర్ మరియు సీనియర్ అసిస్టెంట్ అయిన జిలాన్ భాష వారి దగ్గరే ఉంచుకుని వారిని మున్సిపాలిటీ చుట్టూ తిప్పుకోవడం జరిగింది. ఆ క్రమంలో పదవ తేదీ శుక్రవారం నాడు దౌలత్ ఖాన్ మరియు వారి కూతురు మున్సిపాలిటీకి వెళ్లి తమ టాక్స్ మినహాయింపు డాక్యుమెంట్ను వీరికి అడగడం జరిగింది వీరు వారిద్దరితో అమర్యాద కపూర్వంగా, అసభ్య పదజాలంతో వారిని దూషిం చడం జరిగింది. ఇది తట్టుకోలేని రిటైర్ ఆర్మీ జవాన్ దౌలత్ ఖాన్ అక్కడికక్కడే కుప్పకూలిపోయి మ ృతి చెందారు. దీనికి కారణమైన వారిని వెంటనే శిక్షించి మరియు వారి కుటుంబానికి ఆయన ఒక్కరే ఆధారం వారికి ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు, కావున ఆయన కుటుంబానికి 50 లక్షల రూపాయల నష్టపరిహారం మరియు ఆ ఇంటికి రావాల్సిన డాక్యుమెంట్లను వెంటనే వారికి అందించవలసిందిగా మరియు వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ తరపున మేము ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము.వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన మున్సిపల్ ఉద్యోగులను విధుల నుంచి తొలగించి ఇంకొకరికి ఇటువంటి ప్రమాదం తలపెట్టకుండా నంద్యాల మున్సిపల్ ఆఫీస్ ను కాపాడాలని కలెక్టర్ ని ఆర్డిఓ ని కోరుకుంటున్నాం.అలానే నంద్యాల ఎమ్మెల్యేగా ఎన్ఎండి ఫరూక్ మంత్రిగానూ సీనియర్ నాయకుడుగా ఉన్నారు కాబట్టి ఆయన ప్రత్యేక చొరవ తీసుకొని నంద్యాల మున్సిపాలిటీని కప్పం కట్టే స్థాయి నుంచి ప్రజలకు చేయూతనిచ్చేవారిగా మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందరరేగా మంత్రివర్యులకు విన్నవించుకుంటున్నాం.ఈ కార్యక్రమం లో ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు యాదవ్, నంద్యాల అసెంబ్లీ ఇన్చార్జి చాకలి పుల్లయ్య, బనియన్ పిల్ల అసెంబ్లీ ఇన్చార్జి బాలు యాదవ్,సేవ దళ్ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ ఖాన్ ,పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి ఊకొట్టు వాసు, సీనియర్ మైనార్టీ నాయకులు అహ్మద్ ఖాన్, చాబోలి సలాం, మధు, బండి ఆత్మకూరు మండల అధ్యక్షుడు జేజర రవిబాబు, అభిరామ్, పాల్గొన్నారు.

# ఘనంగా ముద్దం నాగ నవీన్ పుట్టినరోజు వేడుకలు



నంద్యాల ప్రతినిధి. జనవరి 27 . పల్లె వెలుగు ):నంద్యాల స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు నిర్వహించిన మంత్రి ఫరూక్ సోషల్ మీడియా పిఆర్ఓ , డిస్టిక్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు , యూనివర్సల్ స్టూడెంట్స్ యూత్ యూనియన్ (యుఎస్ వైయు) నంద్యాల జిల్లా అధ్యక్షులు ముద్దం నాగ నవీన్ పుట్టినరోజు వేడుకలకు ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొన్నారు . అనంతరం కేక్ కటింగ్ చేయడం జరిగింది.ఈ సందరరేగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ ముద్దం నాగ నవీన్ 2008 నుంచి స్టూడెంట్ లీడర్ గా తన పరిధికొచ్చిన ఎన్నో విద్యారంగ సమస్యలను పై రాజీలేని పోరాటం చేస్తూ నంద్యాల ప్రజల కు సుపరిచితునిగా ఉంటూ 2017 బై ఎలక్షన్ల అనంతరం తెలుగుదేశం పార్టీలో చేరి అప్పటినుంచి క్రియాశీల సభ్యులుగా ఉంటూ తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్న పార్టీ ఆశయ సాధనకు ఎంతో కృషి చేసి , ఎన్ని అడ్డంకులు వచ్చినా పార్టీని వీడకుండా , పార్టీ విధేయుడుగా ఉంటూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర , జిల్లా పిలుపులో భాగంగా అనేక కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేసిన వ్యక్తి ముద్దం నాగ నవీన్ అని అన్నారు . అదేవిధంగా ఇటీవలే పార్టీ వారి సేవలను గుర్తించి డిస్టిక్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ (డివిఎంసి) సభ్యులు గా అవకాశం కల్పించిందన్నారు . అలాగే నవీన్



ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్పూర్తిగా కోరుకున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో షాకీర్ , అక్బర్ , అలీ , సుబ్రి , దీపక్ రెడ్డి , నాగరత్నమ్మ , సమీ , ఇరాసే , నాసిర్ , హరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# రామాయణం లో ఉన్న రావణుడి లంక ఈనాటి శ్రీలంక ఒకటేనా?



రామాయణంలోని రావణుడి లంక, ప్రస్తుత శ్రీలంక లాంటిదేనా అనే దానిపై చాలా చర్చలు మరియు ఊహాగానాలు ఉన్నాయి. అయితే, ఈ దావాను సమర్థించే ఖచ్చితమైన ఆధారాలు లేవు. రామాయణం ఒక పురాతన భారతీయ ఇతిహాసం, ఇది రాముడు మరియు లంక రాక్షస రాజు రావణుడితో జరిగిన యుద్ధం గురించి చెబుతుంది. రామాయణం ప్రకారం, లంక తన పది తలలు మరియు గొప్ప బలానికి ప్రసిద్ధి చెందిన రావణుడిచే పాలించబడిన సంపన్న మరియు శక్తివంతమైన రాజ్యం. కొంతమంది పండితులు లంక పురాతన కాలంలో ఉన్న నిజమైన రాజ్యం అని నమ్ముతారు, మరికొందరు అది పూర్తిగా పౌరాణిక ప్రదేశం అని నమ్ముతారు. దాని స్థానం పరంగా, కొంతమంది పండితులు లంక ప్రస్తుత శ్రీలంకలో ఉండి ఉండవచ్చని సూచిస్తున్నారు, మరికొందరు అది హిందూ మహాసముద్రంలో మరెక్కడైనా ఉండి ఉండవచ్చని భావిస్తున్నారు. పురాతన శ్రీలంక దాని అధునాతన నాగరికత మరియు భారీ రాతి కోటలు మరియు నీటిపారుదల వ్యవస్థల నిర్మాణం వంటి అదుతేమైన నిర్మాణ విన్యాసాలకు ప్రసిద్ధి చెందిన శక్తివంతమైన రాజ్యానికి నిలయంగా ఉండవచ్చని సూచించడానికి కొన్ని ఆధారాలు ఉన్నాయి. అయితే, ఈ రాజ్యానికి రామాయణంలోని రావణుడి లంకా కథతో ముడిపడి ఉన్న ప్రత్యక్ష ఆధారాలు లేవు. మొత్తంమీద, రావణుడి లంక మరియు ప్రస్తుత శ్రీలంక ఒకటే అని ఖచ్చితంగా చెప్పవచ్చు, అయితే ఈ సిద్ధాంతానికి మద్దతు ఇవ్వడానికి ఖచ్చితమైన ఆధారాలు లేవు. లంక యొక్క ఖచ్చితమైన ప్రదేశం ఒక రహస్యం మరియు పండితులు మరియు ఔత్సాహికుల మధ్య చాలా చర్చనీయాంశంగా ఉంది

# మోడల్ స్కూల్ రహదారికి మరమ్మత్తులు



పాములపాడు జనవరి 27పల్లె వెలుగు మండల కేంద్రమైన పాములపాడు లో గల మోడల్ స్కూల్ రహదారి విద్యార్థు పాఠశాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మండల ఎంపీడీవోకి ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ నాగ రవీంద్ర. తదితరులు తెలియజేయగా వెంటనే స్పందించిన ఎంపీడీవో చంద్రశేఖర్ మోడల్ స్కూల్ రహదారికి మరమ్మత్తులు నిర్వహించాలని సర్పంచ్ భాగ్యమ్మకు ఆదేశించడంతో సోమవారం రాజశేఖర్ ఆధ్వర్యంలో మోడల్ స్కూల్ రహదారి కి గ్రావెల్ పూసి మరమ్మతులను నిర్వహించారు మోడల్ స్కూల్ రహదారి మరమ్మతుల పనులను ప్రిన్సిపల్ నాగ రవీంద్ర పిఈటి సాయి స్కూలు సిబ్బంది పర్యవేక్షించారు

# నందికొట్కూరు లోని జగనన్న కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి






## -కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా

**నంద్యాల ప్రతినిధి. జనవరి 27 పల్లె వెలుగు**):నందికొట్కూరులో జగనన్న కాలనీలో 2500 మందికి కాలనీ నిర్మించారు. అయితే ఈ కాలనీలో ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారు. స్థానిక అధికారులకు విన్నవించిన పట్టించుకోకపోవటం వల్ల కలెక్టర్ ఆఫీస్ దగ్గర ధర్నా నిర్వహించి కలెక్టర్కు వినతిపత్రం ఇస్తున్నామని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ ధర్నాను ద్వేషించి అన్నారు.జగనన్న కాలనీలో కరెంటు లేకపోవడం వల్ల విష పురుగుల బారిన ప్రజలు పడుతున్నారని, మంచినీరు పది రోజులకు ఒకసారి మీరు వదలడం వల్ల ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి తెచ్చుకోవడంలో చాలా ఇబ్బందులు పడుతున్నారని, ట్యాంకు ఒకటి నిర్మించాలని కోరారు. జగనన్న గ ృహానికి ప్రభుత్వం ఇచ్చినటువంటి నిధులు సరిపోక వేలాది రూపాయల అప్పు చేసి ఇల్లు నిర్మించుకున్నామని వడ్డీలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నామని వారన్నారు. రోడ్డు సౌకర్యం లేకపోవడం వల్ల ఆటోలకు వంద,రెండు వందల రూపాయలు చెల్లించాల్సి వస్తుందని వారు తెలిపారు. చిన్న పిల్లలకు అంగన్వాడి స్కూలు కొరకు అధికారులకు విన్నవించిన స్కూలు ఏర్పాటు చేయకపోవడం వల్ల పిల్లల చదువులకు ఇబ్బందులు అవుతున్నాయని వారు తెలిపారు.వెంటనే కాలనీలో రోడ్లు, లైట్లు, మంచినీరు, కాలువలు స్కూల్లు ఏర్పాటు చేసి కాలనీ అభివ ృద్ధికి తోడ్పడాలని కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు పుల్ల నరసింహ, యువజన సంఘం జిల్లా నాయకులు శివ, బాబు నందికొట్కూరు సిపిఎం పార్టీ నాయకులు ఉస్మాను, తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ కు అర్జీ ఇచ్చిన సందర్బంగా కలెక్టర్ గారు స్పందించి వెంటనే అధికారులను పంపించి విచారించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

## -రామాంజనేయులు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు




**నంద్యాల అగ్రికల్చర్ . జనవరి 27 . పల్లె వెలుగు** నంద్యాల పట్టణ సిపిఐ శాఖ కార్యదర్శుల సహాయ కార్యదర్శి ల ముఖ్య నాయకుల సమావేశం సిపిఐ కార్యాలయంలో హుస్సేన్సా అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగరాముడు హాజరు కావడం జరిగింది .అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె రామాంజనేయులు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో అనేకమంది ఇల్లు లేని నిరుపేదలు ఉన్నారు వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అనేక మార్లు సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహించి ప్రభుత్వానికి తెలపరచడం జరిగింది .కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నవంబర్ 18 వ తారీఖున నిరుపేదలతో వ్యక్తిగత అర్జీలు ఫిలప్ చేసి సచివాలయాలలో ఇవ్వడం జరిగింది రెండో విడత ఎమ్మార్వో కార్యాలయం దగ్గర వ్యక్తిగత అర్జీలు ఇవ్వడం జరిగింది మూడో విడత పట్టణంలో ఈనెల 29 నుండి 4వ తారీఖు వరకు అన్ని వార్డులలో ఇల్లు లేని నిరుపేదల తో అర్జీలు ఫిలప్ చేపించి 5వ తారీఖున టేక్కే మార్కెట్ యార్డ్ నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు భారీ ప్రదర్శనగా పోయి ఎమ్మార్వో గారికి వ్యక్తిగత ఆర్జీలు సమర్పించడం జరుగుతుందని అన్నారు .ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమని శ్రీనివాసులు డి శ్రీనివాసులు మహిళా సంఘం నాయకులు సుశీలమ్మ లక్ష్మీదేవి సిపిఐ పట్టణ శాఖ కార్యదర్శులు సహాయ కార్యదర్శులు సాల మద్దిలేటి మద్దయ్య చాంద్ బాషా మా భాష నూరు భాష సిద్ధిక్ శీను తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఎన్ సి సి క్యాడేడ్గా మహితా రెడ్డి



**విజయనగరం చీఫ్ బ్యూరో జనవరి 27 పల్లె వెలుగు** కోరుకొండ సైనిక్ స్కూల్లో ఆదివారం 26 న గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. కోరుకొండ సైనిక్ స్కూల్లో సాంస్క ృతిక దేశభక్తి గీతాలు తదితర కార్యక్రమాలు విద్యార్థులు ప్రదర్శించారు ఈ సందర్బంగా గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ మండలం బాచాపురం గ్రామానికి చెందిన అన్నం ఓబుల్ రెడ్డి కుమార్తె మహితా రెడ్డి కోరుకొండ సైనిక్ స్కూల్లో 8వ తరగతి చదువుతోంది రిపబ్లిక్ డే రోజున జరిగిన ఈవెంట్స్ లో అన్యం మహితా రెడ్డి ఎన్ సి సి లో ఉత్తమ క్యాడెడ్గా విజయం సాధించారు .ఈ సందర్బంగా సైనిక్ స్కూల్ ప్రిన్సిపల్ ఎస్ ఎస్ శాస్త్రి మహిత రెడ్డికి ఉత్తమ అవార్డు అందజేశారు . సైనిక్ స్కూల్ చదువుతున్న మహిత రెడ్డి అటు చదువులో ఇటు అన్ని ఈవెంట్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరచడం పట్ల కోరుకొండ సైనిక్ స్కూల్ పి ఈ టి మాస్టర్ అధ్యాపకులు ఉపాధ్యాయులు మహిత రెడ్డి ని అభినందించారు,



# పార్వతీదేవి శాపంతో సముద్రం నీరు ఉప్పగా మారాందా..?

**మంత్రాలయం జనవరి27 పల్లె వెలుగు** భూమిలో 70 శాతం నీరే ఉంది. అంటే మహాసముద్రాలు ఉన్నాయి. భూమి చాల పెద్ద పరిమానంతో నిండి ఉంటుంది. సముద్రపు నీరు ఉప్పగా ఉంటుందనేది అందరికీ తెలిసిన విషయమే. పొరపాటున కూడా ఎవ్వరూ తాగలేరు. ఈనీరు తాగటం హానికరం. సముద్రం నీరు ఉప్పగా మారటానికి శాస్త్రీయ కారణాలు ఏమైనప్పటికి హిందూగ్రంథాలు, పురాణాలలో మరో కథ ఉంది. సముద్రాన్ని పార్వతీమాత శపించడం వల్ల సముద్రం నీరు ఇలా ఉప్పగా ఉందన్నది చారిత్రాత్మకం. దీనిపై ఆసక్తికరమైన పౌరాణిక కథ ఏమిటో ఇప్పుడు తెలుసు కుందాం. సరస్వతీదేవి పునర్జన్మ : సముద్రం నీరు ఉప్పగా మారని సంఘటన శివపురాణంలో ఉంది. ఇది నిజంగా చాలా ఆసక్తికలిగిన కథ. ఇందులో పార్వతి సముద్రాన్ని అంటారు. ఈపురాణం ప్రకారం తల్లి సతీదేవి తన తదుపరి జన్మలో పర్వతరాజు హిమాలయ స్థానంలో జన్మించింది. ఆమెకు పార్వతి అని పేరు పెట్టారు. ఆమె ఎంతో అంధంగా ఉంది. తెలివైనది, నిరరోయమైనది. తల్లి పార్వతి పెద్దయ్యాక శివుడిని భర్తగా పొందాలని కఠోర తపస్సు చేసింది. ఆమె పేరు అపర?. తల్లి తీవ్రమైన తపస్సులో నిమగ్నమై ఉన్నపుడు, ఆమె మొదట ఆహారాన్ని విడిచిపెట్టి పండ్లతో జీవించడం ప్రారంభించింది. శివుడు పళ్ళను తినటం లేదని చెట్టు ఆకులను ఆహారంగా తీసుకుంటున్నాడని తల్లి పార్వతి కూడా చెట్టం ఆకులను తినటం ప్రాంభించింది. ఆ తర్వాత శివుడు పళ్ళను తినటం మానేశాడని తానుకూడా ఆకులను తినటం మాపేసింది.అందుకే ఆమె పేరు అపర? అయ్యింది. పార్వతి అందం మరుగౌతూ వచ్చింది. పార్వతీమాత ఉపవాసం, తపస్సు మరింత కష్టతరంగా మారటంతో ఆమె ప్రకాశం, అందం, అనుగ్రహం పెరిగాయని చెబుతారు. యాద ృచ్ఛికంగా ఒక రోజు సముద్రుడి చూపు తల్లిపార్వతిపై పడింది. పార్వతి అందం చూసి ఆమహా సముద్రానికి పరవశించి పోయాడు. తన తపస్సు ముగియాలని ఎదురు చూడటం ప్రారంభించాడు. సముద్రం ఈ ప్రతిపాదన చేసింది. పార్వతీమాత తపస్సు పూర్తికాగానే సముద్రం తననుతాను పరిచయం చేసుకొని,' ఓ దేవీ నేను సముద్రాన్ని మూడులోకాలలోనూ నీఅందం, క ృప అదుతేం. నువ్వు అద్వితీయ సౌందర్య వతివి. నేను నిన్ను ఇష్టపడుతున్నాను. నిన్ను వివాహం చేసుకోవాలని అనుకుంటున్నాను అని అడిగాడు. తల్లో పార్వతి చాలా మర్యాద పూర్వకంగా సముద్ర ప్రతిపాదనను తిరస్కరించింది. ఓ దేవా నేను పరమేశ్వడిని ప్రేమిస్తున్నాను. అతనిని నా భర్తగా అంగీకరించాను. అని సున్నితంగా చెప్పింది.అయినా ఏదో ఆశతో పార్వతీదేవిని ఆకర్షించడానికి ఇలా అన్నాడు. పార్వతీమాత నిరాకరించడాన్ని అవమానంగా భావించాడు సాగరుడు. సముద్రుడు ఓ దేవీ నా మంచినీటితో మనిషి దాహం తీరుస్తాను. శివునికి ఏముంది నను లక్షలాది జలచరాలను పోషిస్తున్నాను. అయినా శివునికి ఏముంది అని తన గురించి గొప్పగా చెప్పుకొన్నాడు. నేను ముత్యాలు, అనేక విలువైన రత్నాలను ఇస్తాను అన్నాడు. సముద్రుడు తనను తాను పొగడుకుంటూనే శివుని గురించి చెడుగా మాట్లాడటం ప్రారంభించాడు. సముద్రుడు ఆమెపై చాలా దురాషేలాడి.. ఓదేవీ అడవులు, పర్వతాలలో తిరిగే వారితో మీరు మీ జీవితాన్ని ఎలా గడుపుతారు? అతను శ్మశానవాటికలో నివసించేవాడు. అగరు బత్తులను కాల్చడం, బూడిదను రాసుకోవడం తప్ప అతని వద్ద ఏముంది అన్నాడు. ఆమె కోపంతో సముద్రాన్ని శపించింది. ఓసముద్రా మీరుగొప్పగా చెప్పుకొన్న వైశాల్యం, నీరు అదుతేమైనవి. కానీ మీరు నామనస్సును, శివుడిని అవమానిస్తూ మీ పరిమితులను దాటారు. ఈరోజు నుంచి మీనీరు ఉప్పగా ఉంటుంది. దీన్ని ఎవ్వరూ తాగలేరు అంటూ శాపం పెట్టింది. అప్పటి నుంచి సముద్రపునీరు ఉప్పగా మారిందని అంటారు.



# విద్యార్థులకు కోడింగ్ యొక్క ప్రాముఖ్యత పై అవగాహన సదస్సు




**నంద్యాల ప్రతినిధి. జనవరి 27 . పల్లె వెలుగు** నంద్యాల శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో, లైఫ్ స్కిల్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో "ఫ్యూచర్ కోడర్స్: యాన్ ఇంటెన్సివ్ సర్టిఫికేషన్ ఇన్ ప్రోగ్రామింగ్ అండ్ కోడింగ్ స్కిల్స్" అనే అంశంపై ఒక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి. సుబ్రహ్మణ్యం, రిసోర్స్ పర్సన్ సతీష్, కెరీర్ డెవలప్మెంట్ సెల్ హెచ్ఓడి జె. డేవిడ్ సుకీర్తి కుమార్ మరియు ఇన్ఛార్జ్ పి. సురేంద్ర బాబు పాల్గొన్నారు.ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి. సుబ్రహ్మణ్యం ఈ కార్యక్రమం గురించి మరియు నేటి తరం విద్యార్థులకు కోడింగ్ యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులతో మాట్లాడారు రిసోర్స్ పర్సన్ సతీష్ ఈ కార్యక్రమం గురించి మరియు కోడింగ్ నేర్చుకోవడం యొక్క ప్రాముఖ్యత గురించి మరియు అధిక ప్యాకేజీతో ఉద్యోగం పొందడానికి పొందవలసిన నైపుణ్యాల గురించి వివరించారు.


# ఎం పెండేకల్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ దారం వెంకట రెడ్డి మృతి.

**బేతంచెర్ల జనవరి 27 పల్లె వెలుగు** బేతంచెర్ల మండలం పరిధిలో గల ఎం.పెండేకల్ గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ దారం వెంకటరెడ్డి (75సంలు ) గుండెపోటుతో సోమవారం మ ృతి చెందారు. ఈ యన స్వగ్రామం ఎం పెండెకల్ పంచాయితిలో మజారా గ్రామామైన మర్రికుంట గ్రామము.దారం వెంకట రెడ్డిచనియిన విషయం తెలుసుకున్న బేతంచెర్ల మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు బుగ్గన నాగభూషణం రెడ్డి,బేతంచెర్ల నగర పంచాయితీ చైర్మన్ సీహెచ్.చలం రెడ్డి,వైసీపీ సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, బేతంచెర్ల మండల వైసీపీ కన్వీనర్ కుంచా తిరుమలేశ్వర రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు మురళీధర్ రెడ్డి, బుగ్గన కుమార్ రెడ్డి, పిక్కిలి మనోహర్ నాయుడు, చిన్నఎద్దులన్న,కె.నాగిరెడ్డి,కె.సుధాకర్ రెడ్డి,కె.మహేశ్వర్ రెడ్డి, ఎం వెంకటేశ్వర్ రెడ్డి, డి.పుల్లారెడ్డి, డి. నాగేశ్వర రెడ్డి, జె. సుధాకర్ రెడ్డి, జె. రామిరెడ్డి, కె.మద్దిలేటి రెడ్డి మ ృతి చెందినదారం వెంకటరెడ్డి మ ృత దేహనికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు వారి కుటుంబ సభ్యులు రామేశ్వర రెడ్డి, క ృషా?రెడ్డిని పరామర్శించి సానుభూతి తెలియజేశారు.



# దొర్నిపాడు లో శ్రీకృష్ణదేవ రాయల 555వ జయంతి వేడుకలు

**దొర్నిపాడు జనవరి 27 పల్లె వెలుగు** మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామం నందు ఏర్పాటుచేసిన శ్రీక ృష?దేవరాల విగ్రహానికి సోమవారం దొర్నిపాడు మండల బలిజ సంఘీయ సోదరులు శ్రీక ృష?దేవరాయల 555వ జయంతిని పురస్కరించుకొని ఆయన ఆయన విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి మిఠాయిలు పంచి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు, ఈసందర్బంగా బలిజ సోదరులు మాట్లాడుతూ శ్రీక ృష?దేవరాయలు చేసిన పరిపాలనను ఆదర్శంగా తీసుకోవాలని వారు కోరారు. అందరం కలిసికట్టుగా ఉన్నప్పుడే ఏదైనా సాధించగలమని వారన్నారు,ఈ కార్యక్రమంలో మండల బలిజ సంఘం నాయకులు ప్రజలు పాల్గొని శ్రీక ృష?దేవరాయల జయంతివేడుకలను విజయవంతం చేశారు,



# ఉల్లాస్ తో అతివలకు తోడ్పటు



### నిరక్షరాస్య మహిళలకు అవగాహన తరగతులు

**జూపాడుబంగ్లా జనవరి 27 పల్లె వెలుగు** మహిళలు ఆర్థికంగా అభ్యున్నతి చిందేందుకు ముందడుగు వేస్తున్న... కొందరు నిరక్షరాస్యత కారణంగా ఆర్థిక లావాదేవీలపై అవగాహన లేక మోసపోతున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వీరందరికీ అక్షర జ్ఞానం కల్పించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దే దశగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పొదుపు మహిళలకు అండగా ఉండటానికి గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ వయోజన విద్యా విభాగం సంయుక్తముగా ఉల్లాస్ (అండర్ స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ) ద్వారా ప్రాథమిక అక్షరాస్యత కల్పించేందుకు శ్రీకారం చుట్టింది. ఇందుకు కార్యచరణ రూపకల్పన చేసి క్షేత్రస్థాయిలో అమలు చేస్తుంది. జూపాడుబంగ్లా మండలలో పదిహేనేళ్లు పైగా ప్రాథమిక విద్యకు దూరముగా ఉన్న 781 మంది మహిళలను గుర్తించారు. మీరందర్నీ ఈ ఏడాది మార్చి లోగా అక్షరాస్యులను చేయనున్నారు. నిరక్షరాస్యులకు చదువు చెప్పేందుకు స్వయం సహాయక సంఘాల్లోని మహిళల్లో స్వఛరేదంగా ముందుకొచ్చారు . వీరందరి కి అధికారులు శిక్షణ ఇచ్చారు.

లొ విద్యావంతులకు శిక్షణ.... ఎలాంటి లాభా పేక్ష లేకుండా స్వఛరేదంగా చదువు చెప్పడానికి పొదుపు సంఘాలలో ఆసక్తి ఉన్న మహిళలు యువతులను గుర్తించి వారికి ఇప్పటికే మండల స్థాయిలో శిక్షణ ఇచ్చారు. పాఠ్యాంశ సామాగ్రిని అందజేశారు. ప్రతి గ్రామంలో పొదుపు సంఘాల్లో నిరక్షరాస్యులైన10 మందికి సభ్యులకు ఒక వాలంటర్ అక్షరాలతో పాటు సంతకము చేయడం నేర్పిస్తారు. బ్యాంకు లావాదేవులు నిర్వహణ వంటి పలు అంశాలతో పాటు ఆన్లైన్ చెల్లింపులు , మొబైల్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ అక్షరాస్య పైన పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తారు. ఇందుకు గ్రామాల్లో ఉండే సామాజిక భవనాలు, అంగన్వాడి కేంద్రాలను అక్షరాస్యత కేంద్రాలుగా నిర్వహించనున్నారు. న్యాయ అంశాలకు సంబంధించి పాఠాలు బోధిస్తారు. కుటుంబం ఇరుగుపొరుగు ఆచార వ్యవహారాలు, పరిశుభ్రత, ఆరోగ్యం, పిల్లల పెంపకం, చట్టాలు, డిజిటల్



అక్షరాస్యత తదితర అంశాలపై పాఠాలు నేర్పిస్తారు. సాక్షరభారతి తరహా లోనే సాయంత్రం రాత్రివేళ తరగతులు నిర్వహిస్తారు. ఆరు మాసాలపాటు జరిగే శిక్షణ ద్వారా సాధించిన ప్రగతి ఆధారంగా ధ్రువపత్రాలు అందజేస్తారు.

ఎంతో ఉపయోగం.... నిరీక్షరాస్యులైన మహిళలకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగం చదవడం, రాయడమేకాదు. ఈసారి డిజిటల్ అక్షరాస్యత నేర్పిస్తారు. చట్టాల పైన అవగాహన కల్పిస్తారు. మండలంలో పొదుపు సంఘాల్లో ఉన్న 78 మందిని గుర్తించి శిక్షణ ఇచ్చి బోధన సోమాగ్రిని అందజేశారు. రోజుకి రెండు గంటల పాటు బోధన జరిగేలా పరివేక్షణ ఉంటుంది.

ఎంపీడీవో డి. గోపిక ృష? జూపాడు బంగ్లా (మండలం)

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో ఆరోగ్యం...

**ఏఓ పవన్ కుమార్..**



**వెలుగోడు జనవరి 27 పల్లె వెలుగు** వెలుగోడు మండలం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ప్రక ృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన పరిశీలించిన ఏవో పవన్ కుమార్ ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి. వారు మాట్లాడుతూ ప్రక ృతి వ్యవసాయ ఉత్పత్తుల ద్వారా ఆరోగ్యం పెంపు అలాగే ప్రక ృతి వ్యవసాయం చేసిన రైతులకు మంచి ఆదాయం ఉన్నదని తెలిపారు. రహిత ఆహార ఉత్పత్తుల ద్వారా సమస్యలు తగ్గించుకుని ఆరోగ్యం పెంపొందించుకోవచ్చని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు ఎంఈఓ నాగ బ్రహ్మయ్య ఈఓఆర్డి మురారి, ఐసిడిఎస్ సూపర్వైజర్ కోమల ప్రక ృతి వ్యవసాయ సిబ్బంది క ృష? స్వామి, శివమ్మ, భాష తదితరులు పాల్గొన్నారు.

## పారుమంచాల టర్నింగ్ వద్ద యూటర్న్ ఏర్పాటు చేయాలి...



**జూపాడు బంగ్లా జనవరి 27 పల్లె వెలుగు** మండలంలోని పారుమంచాల టర్నింగ్ వద్ద యు యూటర్న్ నియమించాలని సోమవారం పారుమంచాల తుడిచెర్ల వివిధ గ్రామ ప్రజలతో టిడిపి నాయకుడు మాధవరం దేవ సహాయం,తూడిచెర్ల గ్రామ సర్పంచ్ బాల మద్దిలేటి, టిడిపి నాయకుడు ఎం. కర?, టిడిపి సీనియర్ నాయకులు టి. రసూల్ కలీముల్లా గ్రామ ప్రజలతో కలిసి పారుమంచాల టర్నింగ్ హైవేవద్ద రోడ్డుపై రాస్తరోక నిర్వహించారు. ఎస్సై ఎస్. లక్ష్మినారాయణ తో టిడిపి నాయకుడు మాధవరం దేవసహాయం, తుడిచెర్ల సర్పంచ్ బాల మద్దిలేటి, టిడిపి నాయకుడు ఎం కర? టిడిపి సీనియర్ నాయకులు రసూలు,కలీముల్లా బిజెపిరామచంద్రుడు మాట్లాడుతూ ఎన్ హెచ్ హైవే 340 సి రహదారి పారుమంచాల టర్నింగ్ వద్ద యూటర్న్ లేకుంటే నిత్యం పారుమంచాల,వెలుగోడు నంద్యాల వైపు వెళ్లే వాహనాలు ప్రయాణికులు జూపాడు బంగ్లా లోకి వెళ్లి తిరిగి రిటర్న్ మూడు కిలోమీటర్లు రావలసి వస్తుందని, పారుమంచాల టర్నింగ్ వద్ద యూటర్న్ నియమించాలని రాస్తారోకు నిర్వహించడం జరిగింది. ఈ సమస్య స్థానిక నందికొట్కూర్ ఎమ్మెల్యే గిత్త జయ సూర్య, నంద్యాల జిల్లా కలెక్టర్ ఎన్ హెచ్ 340 సి, పిడి వారికి వినతి పత్రాలు అందజేయడం జరిగిందన్నారు .ఎస్సై ఎస్. లక్ష్మీనారాయణ హైవే కు సంబంధించిన వారితో మాట్లాడి ఈ సమస్య పరిష్కరించేందుకు హామీ ఇవ్వడంతో రాస్తారోక విరమింప చేశారు. ఎస్సై ఎస్. లక్ష్మి నారాయణకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు శ్రీనివాసులు,లోకా రెడ్డి శ్రీను,నారాయణ,రవి ప్రకాష్, రాజు,ఆటో కార్మికులు గ్రామ ప్రజలు సాయి బాబా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీసీ మంత్రులకు ఆత్మీయ సత్కారం







**గుంటూరు చీఫ్ బ్యూరో జనవరి 27 పల్లె వెలుగు** గుంటూరులో సోమవారం జరిగిన రాష్ట్ర బీసీ మంత్రుల ఆత్మీయ సత్కార కార్యక్రమంలో రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవితకేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కొలుసు పార్థసారథి, కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు రామానుజనేయులు, గల్లా మాధవి, శ్రావణ్ కుమార్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల సత్యనారాయణ, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, పలువురు బీసీ కార్పొరేషన్ చైర్మన్లు, నాయకులు ఆత్మీయ సత్కారం చేశారు ఈ సందరరేగా మంత్రి సవిత మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ తోనే బీసీలకు న్యాయం జరిగిందన్నారు. ఎన్టీఆర్ సూర్తీతో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు బీసీలకు అన్నింటా అత్యధిక ప్రాధాన్యతమిస్తున్నారన్నారు సీఎస్, డీజీపీ, టీటీడీ చైర్మన్ వంటి కీలక బాధ్యతలను బీసీలకు అప్పగించారన్న ఘనత మన ముఖ్యమంత్రి కెక్కిందన్నారు బీసీలను వ్యాపారులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఎంఎస్ఎంఈలు, బీసీ కార్పొరేషన్ ద్వారా యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి సవిత తెలిపారు బీసీలను రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేసిన ఘనత అన్న ఎన్టీఆర్ తో పాటు సీఎం చంద్రబాబుకే దక్కుతుందని మంత్రి సవిత కొనియాడారు

## ఎంఈఓ ను కలిసిన రుద్రవరం మండల ఫిజికల్ డైరెక్టర్లు



**రుద్రవరం ప్రతినిధి జనవరి 27 పల్లె వెలుగు** నూతనంగా బాధ్యతలు చేపట్టిన మండల విద్యాశాఖాధికారి రాఘవయ్య గారిని రుద్రవరం మండల ఫిజికల్ డైరెక్టర్లు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పిడి శ్రీనివాసులు, పిడి షేక్షావలి, పిడి సత్యబాబు, పిడి రేణుక, పిఈటి కళావతి, పీఈటి సుబ్బయ్య మరియు రుద్రవరం జడ్పీహెచ్ఎస్ స్కూల్ హెచ్ఎం సుబ్బరాయుడు తదితరులు పాల్గొనున్నారు.

## మీ సేఫ్టీనే మా లక్ష్యం.

**-నిద్ర మత్తు వదిలి గమ్యస్థానానికి సురక్షితంగా చేరండి**
**-ఎముకలను కొరికే చలిలో నేను సైతం అంటూ డ్రైవర్ ల నిద్రమత్తు వదిలిస్తూ**
**-సబ్ ఇన్స్పెక్టర్ కాసుల శ్రీనివాసరావు**



**మర్రిపాడు . జనవరి 27 .పల్లె వెలుగు** మిమ్మల్ని నమ్ముకొని మీ కుటుంబ సభ్యులు ఎదురుచూస్తూ ఉంటారు.. పగలు,అర్ధరాత్రి అని తేడా లేకుండా జీవనోపాధి కొరకు నిరంతరం జాతీయ రహదారులపై అరచేతిలో ప్రాణాలు అడ్డుపెట్టుకొని తమ ప్రయాణం కొనసాగిస్తూ ఉంటారు.. మీ మీద నమ్మకంతో ఎంతమంది ప్రయాణికులు గుండెల మీద చేయి వేసుకుని హాయిగా నిద్రపోతూ ప్రయాణిస్తూ ఉంటారు.. వారి నమ్మకాన్ని మీరు కోల్పోకూడదు నిద్రమత్తు వచ్చిన క్షణంలోనే నిద్రమత్తు పోయే వరకు నీటితో మొహాన్ని శుభ్రం చేసుకుని తిరిగి ప్రయాణాన్ని కొనసాగించాలి అంటూ..అర్ధరాత్రి ఎముకలను సైతం కొరుక్కు తినే చలిలో వాహనాలయొక్క డ్రైవర్లను ఆపి వారి నిద్ర మత్తును తొలగించే విధంగా స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి స్వయంగా ముఖానికి వాటర్ వాష్ చేసి గమ్యస్థానానికి సురక్షితంగా చేరండి అంటూ డ్రైవర్ అన్నల మేలు కోరారు మర్రిపాడు సబ్ ఇన్స్పెక్టర్ కాసుల శ్రీనివాసరావు. మర్రిపాడు మండల పరిధిలోని నెల్లూరు ముంబై జాతీయ రహదారిపై రాత్రులు సమయంలో నిద్రమత్తు కారణం చేత అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ఆ రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా అర్ధరాత్రులు ఎముకలను కొరకే చలిని సైతం లెక్కచేయకుండా తమ స్టేషన్ పరిధిలోని హైవేకి రెండు మూడు ప్రమాదగంటికలు గల స్థలాల ఎంచుకొని ఆ ప్రదేశాలలో సబ్ ఇన్స్పెక్టర్ కాసుల శ్రీనివాసరావు తోటి సిబ్బందితో కలిసి స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి నిద్రమత్తుతో ప్రయాణిస్తున్న లారీ బస్సు పలు వాహనాల డ్రైవర్లను ఆపి వారి యొక్క ముఖాలను శుభ్రంగా వాష్ చేపించి సురక్షితంగా గమనిస్తానానికి చేరాలని కోరారు. ఈ విధంగా సిన్సియర్గా డ్యూటీ చేస్తున్న విషయం తెలుసుకున్న పలువురును నేటిజెన్లు.. మండల ప్రజానీకం..సబ్ ఇన్స్పెక్టర్ కాసుల శ్రీనివాసరావుని అభినందనలతో ముంచేత్తేశారు.



## వాహనదారులు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి-ఎస్సై




**పాములపాడు జనవరి 27 పల్లె వెలుగు :** వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలని ఎస్సై సురేష్ బాబు అన్నారు సోమవారం మండల కేంద్రమైన పాములపాడు లో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా పాములపాడు గ్రామంలో హెల్మెట్ వాడకంపై జిల్లా పరిషత్ స్కూల్ మరియు శారదా స్కూల్ టీచర్లు, రెవెన్యూ సిబ్బందితో పాటు అవగాహన ర్యాలీ నిర్వహించారు టూ వీలర్ల రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ మంది హెల్మెట్లు ధరించని వారు మ ృత్యువాత పడుతున్నారు, గాయలపాలు అవుతున్నారు. ఇంటి నుండి ద్విచక్ర వాహనంపై బయలుదేరే ముందు తమకంటూ ఒక కుటుంబం ఉందని, గుర్తుంచుకో ఏమైనా ప్రమాదం జరిగితే, తన కుటుంబానికి నష్టం జరుగుతుందనే విషయాన్ని గుర్తుచేశారు ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా తప్పనిసరిగా హెల్మెట్ ధరించి సురక్షితంగా గమ్యం చేరుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు ఖచ్చితముగా హెల్మెట్ ధరించాలని, లేనియెడల పోలీసులు వాహనదారులపై అపరాధ రుసుము విధిస్తామని, వాహనాలపై గల పాత చలానాలు చెల్లించాలని, లేనియెడల వాహనము సీజ్ చేయబడుతుంది తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్సైసురేష్ బాబు పాములపాడు, ఏఎస్ఐ ఏసయ్య, హెడ్ కానిస్టేబుళ్లు రామేశ్వరయ్య, రమణ, జిల్లా ప్రజా పరిషత్తు స్కూల్, మరియుశారదా స్కూల్ టీచర్లు, రెవెన్యూ మహిళా సిబ్బంది పాల్గొన్నారు...

# ప్రజా ఫిర్యాదులను నాణ్యతతో పరిష్కరించండి






**-ఎం ఎస్ ఎం ఈ సర్వే పై దృష్టి పెట్టండి**

**-పిజిఆర్ఎస్ కు 189 దరఖాస్తులు**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల ప్రతినిధి. జనవరి 27 . పల్లె వెలుగు** ):ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యతతో వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి.విషు?చరణ్, డిఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందఠరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులపై ప్రత్యేక ద ృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. మండల, డివిజన్, మున్సిపల్ స్థాయిలో జరిగిన పిజిఆర్ఎస్ మినిట్స్ సిఎంఓ పీజీఆర్ స్ గ్రూపులో నోడల్ అధికారికి పోస్ట్ చేయాలన్నారు. రీ సర్వే గ్రామసభలు, రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను వెబ్ పోర్టల్ లో అప్లోడ్ చేసి నిరీ?త వ్యవధిలోగా పరిష్కరించడంతో పాటు ఆడిట్ చేయాలన్నారు. పరిష్కరించ దగ్గ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు. పరిష్కరించలేని సమస్యలకు సరైన కారణాలు వివరిస్తూ ఎండార్స్ చేయడంతో పాటు ఏ విధంగా పరిష్కరించగలమో అన్వేషించాలన్నారు. పత్రికల్లో వచ్చే ప్రతికూల వార్తలపై వెంటనే స్పందించి వాస్తవాలు నిర్ధారణ చేసుకొని సరి చేసుకోవడంతోపాటు రీజాయిన్డెర్లు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖలు సమిష్టిగా పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు.గ్రామ, వార్డు సచివాలయం సిబ్బందిచే ఎంఎస్ఎంఈ సర్వే పూర్తి చేయించాలని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలను కలెక్టర్ ఆదేశించారు. హౌస్ హెూల్డ్ మాపింగ్ సంబంధించి డిఇఓ, పోలీస్, ఇరిగేషన్, రెవెన్యూ, వైద్య ఆరోగ్యం తదితర శాఖలో 68,593 మంది మ్యాపింగ్ పెండింగులో ఉందని రెండు రోజుల్లో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఇంకా 1514 దరఖాస్తులను వ్యూ చేయలేదని, 40 దరఖాస్తులు రీఓపెన్ అయ్యాయని, 27 సీఎంఓ దరఖాస్తులు కూడా రీఓపెన్ అయ్యాయని వీటన్నిటిని తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులన్నిటిని చివరి 72 గంటల్లోగా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. కోవెలకుంట్ల మండలంలో ఎస్ఆర్బిసి కాలువ ఓవర్ ఫ్లో కారణంగా 140 హెక్టార్లలో శనగ పంట దెబ్బతినిందని వ్యవసాయ శాఖ, ఎస్ఆర్బిసి జాయింట్ నివేదికలు ఇస్తే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. జాయింట్ కలెక్టర్ సి.విషు?చరణ్ మాట్లాడుతూ జిల్లాలో నమోదు చేయని 15 వేల ఎకరాలను వారం రోజులలో నమోదు చేసి తాసిల్దార్, ఆర్డీవో లాగిన్ ల నుండి పంపాలన్నారు. రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిరీ?త కాలపరమితిలోగా పరిష్కరిం చాలన్నారు. పరిష్కరించిన సమస్యలన్నిటిని ఆడిట్ చేయాలన్నారు.లి

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు.**

1) డోన్ మండలం యాపదిన్న గ్రామ నివాసి షేక్షావలి తాను ఉపాధి దినసర కూలినని తనకు వ ృద్యాప పించన్ మంజూరు చేయాల్సిందిగా కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు. 2) నందికొట్కూరు వాస్తవ్యుడు తాను మాజీ సైనికుడునని మిడుతూరు మండలం జలకనూరు గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 586-2 లో 3.75 ఎకరాల స్థలాన్ని డి పట్టా మంజూరు చేశారని అయితే సదరు సర్వేనెంబర్ లో ఇతర వ్యక్తులపై ఉన్నట్లు తాసిల్దారు వారు చెప్తున్నారని తమకు న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు. 3) సిరివెళ్ల గ్రామంలో బాల వెంకటరమణ అనే వ్యక్తి 2018 నుండి ఎన్టీఆర్ భరోసా కింద తప్పుడు సర్టిఫికెట్ తో వికలాంగత్వ పెన్షన్ మొత్తం 6000 పొందుతున్నాడని విచారణ జరిపించవలసిందిగా కోరుతూ మహమ్మద్ భాష దరఖాస్తు సమర్పిం చారు.ఇంకా ఈ కార్యక్రమంలో 189 మంది అర్జీదా రులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.





# జీనియస్ గ్లోబల్ విద్యా సంస్థల పై చర్యలు తీసుకోవాలి.

**జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు. పీడియస్ యూ**

**కర్నూలు పల్లె వెలుగు** ..జిల్లాలో ఉన్న జీనియస్ గ్లోబల్ విద్యా సంస్థల యాజమాన్యం విద్యార్థుల నుండి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తూ ప్రైవేట్ వాహనాలు అయినా ట్రాక్సి, టాటా మ్యాజిక్,సుమో వంటి వాహనాల్లో విద్యార్థులను పాఠశాలకు త్రిప్పుతున్నారు అందులో విద్యార్థులను ఒకరిమీద ఒకరు కూర్చునేబెట్టుకొని వాహనాలను నడుపుతున్నారు విద్యార్థులకు ఏదైనా ప్రమాదం సంభవిస్తే ఎవరు బాధ్యత వహిస్తారని దీనిపైన తక్షణమే చర్యలు తీసుకొని ఆ వాహనలను సీజ్ చేసి యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని పీడీయస్ యూ రాష్ట్ర కార్యదర్శి రాజేష్ జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా గారిని వినతిపత్రం ఇచ్చి కోరడం జరిగింది.ఈ సందఠరేగా మాట్లాడుతూ గోనెగండ్ల మంత్రాలయం,గూడూరు,సి బెలగల్ వంటి మండలలో జీనియస్ గ్లోబల్ పాఠశాలను షెడ్లులో నిర్వహిస్తూ ఫీజులు మాత్రం కార్పొరేటుకు దీటుగా వసూలు చేస్తున్నారు. అలాగే స్కూల్ బస్ ఫీజులు కట్టించుకుంటూ తీరా చూస్తే అనధికారిక ఫిట్ నెస్ లేని వాహనలలో వందలాది విద్యార్థులను ఎక్కించుకొని ప్రతిరోజూ పాఠశాలకు




నడుపుతున్నారు మార్గ మధ్యలో ప్రమాదాలు సంభవిస్తే ఎవరు బాధ్యత వహిస్తారు అన్నారు.గతంలో వీటి పై ఆర్టీ ఓ అధికారులకు విద్యార్థి సంఘాలు అనేక సార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ వారు ఏటువంటి చర్యలు తీసుకోలేదు,ఏదైనా జరిగితే బాధ్యులుగా ఆర్టీ ఓ అధికారులు వహిస్తారు అన్నారు.అలాగే జీనియస్ గ్లోబల్ పాఠశాల వారిపై చర్యలు తీసుకొని వాహనాలను సీజ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీయస్ యూ నాయకులు రాజు,విజయ్,అఖిల్, స్వామి తదితరులు పాల్గొన్నారు



నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ పట్టణంలో టి.బి. రోడ్డులోని వై.పి.పి.యం కళాశాల వద్ద సోమవారం శ్రీక ృష?దేవ రాయలు 555వ జయంతి సందఠరేగా ఆళ్లగడ్డ నియోజవర్గ బలిజ సంఘం నాయకుడు బాలుడు ఆధ్వర్యంలో బలిజ సంఘీయులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందఠరేగా బాలుడు మాట్లాడుతూ శ్రీక ృష?దేవరాయలు చేసిన పరిపాలనను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల బలిజ సంఘం నాయకులు డాక్టర్ ప్రసాద్,దొర్నిపాడు సిద్ది సత్యనారాయణ ఆళ్లగడ్డ మండలం బలిజ సంఘం అధ్యక్షుడు పాంపల్లి మద్దిలేటి, చాగలమరి గుత్తి నరసింహులు, రామదాసు, ఆకుల వెంకటసుబ్బయ్య, నాగ ప్రసాద్ పాల్గొన్నారు.



## నంద్యాల జిల్లా వర్కింగ్ అధ్యక్షులు గా పృథ్వి రాజ్



**నంద్యాల ప్రతినిధి. జనవరి 27 . పల్లె వెలుగు** :జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరరావు యాదవ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి నక్కలమిట్ల శ్రీనివాస్ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి విజయ గౌరీ యాదవ్ ఇంకా అనేకమంది బిసి పెద్దల సమక్షంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నంద్యాల జిల్లా వర్కింగ్ అధ్యక్షులు గా ప ృథ్వి రాజ్ యాదవ్ ను నియమించడం జరిగినది.అనంతరం ప ృథ్వి రాజ్ యాదవ్ ను యాదవ్ లు తదితరులు అభినందిచారు.



## సమర్ధవంతమైన సేవకు సముచిత స్థానం

**-ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం**


**అందుకున్న ఎస్సై కాసుల శ్రీనివాసరావు**



**మర్రిపాడు . జనవరి 27 . పల్లె వెలుగు** విధి నిర్వహణ లో విశిష్ట సేవలు అందించిన పోలీస్ ఆఫీసర్స్ కి 76 వ గనతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంసపత్రాలు అందచేశారు.నెల్లూరు జిల్లా ఎస్పి జి. క ృష్ణకాంత్ చేతులు మీదుగా మర్రిపాడు మండల సబ్ ఇన్స్పెక్టర్ కాసులు శ్రీనివాసరావు ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్నారు. మర్రిపాడులో ఛార్జ్ తీసుకున్న సమయం నుండి అంతఃకరణ శుద్ధితో తమ విధులను నిర్వహించారు. అలాగే అంకితభావంతో పనిచేస్తూ పేద ప్రజలకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు చేపట్టారు. ఎన్నో అభివ ృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటూ రక్షక భట నిలయ రూపురేఖలను మార్చారు సబ్ ఇన్స్పెక్టర్ కాసుల శ్రీనివాసరావు.. మర్రిపాడు మండల పరిధిలోని పలు ముఖ్యమైన నేరాల విషయంలో, స్టేషన్ పరిధికి వచ్చిన సమస్యలకు సత్వర పరిష్కార మార్గాలు చూపెట్టటంలో తమదైన శైలిలో ముందుకు వెళుతున్నారు.ఉత్తమ అధికారిగా గుర్తించడమే కాకుండా ఎస్పీ జి.క ృష? కాంత్ సబ్ ఇన్స్పెక్టర్ కాసుల శ్రీనివాసరావుకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని చిరుత పులి మృతి

**మర్రిపాడు. జనవరి 27 పల్లె వెలుగు** మర్రిపాడు మండల పరిధిలోని సింగనపల్లి అటవీ ప్రాంతం వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని చిరుతపులి మ ృతి చెందింది. సోమవారం నాడు తెల్లవారుజామున రాయలసీమ-రాజధాని జాతీయ రహదారిపైకి చిరుతపులిని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టగా తీవ్ర గాయాలతో గంటలపాటు ప్రాణాలతో చిరుత కొట్టుమిట్టాడిందని అక్కడ స్థానికులు వాపోయారు. ప్రమాదానికి గురైన చిరుతను కాపాడేందుకు ప్రయాణికులు దగ్గరకు వెళ్లేందుకు సాహసం చేయలేకపోయారు.



# ప్రజలు సంతృప్తి పొందేలా ఫిర్యాదులను పరిష్కరించాలి





## లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, పల్లె వెలుగు** ...ప్రజలు సంతృప్తి పొందేలా ఫిర్యాదులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు..పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఎట్ టు వ్యూ ఆప్షన్ కింద మండల సర్వేయర్, హాలహర్వి వద్ద 58 రోజులుగా దరఖాస్తును ఇంత వరకు ఓపెన్ చేసి చూడలేదని సంబంధిత సర్వేయర్ పై చర్యలు తీసుకోవాలని సర్వే ఎడి ని కలెక్టర్ ఆదేశించారు. అలాగే డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ కు సంబంధించిన దరఖాస్తు ఏడు రోజులుగా పెండింగ్ లో ఉందని, కార్మిక శాఖ లాగిన్ లో గత 15 రోజులుగా ఒక దరఖాస్తు ఇంతవరకు ఓపెన్ చేసి చూడలేదని, వచ్చే ఒకటి, రెండు అర్జీలు కూడా ఓపెన్ చేసి చూడకపోతే ఎలా కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. ఓర్వకల్లు తహశీల్దార్ లాగిన్ లో 49 రోజులుగా ఒక దరఖాస్తు పెండింగ్ ఉందని, డిసిసి బ్యాంకు సిఈఓ లాగిన్ లో 8 రోజులుగా ఒక దరఖాస్తు పెండింగ్ ఉందని త్వరితగతిన పరిష్కరించాలని, జెడ్ఎం ఎపిఐఐసి లాగిన్ లో 7 రోజులుగా ఒక దరఖాస్తు పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. లాగిన్ లో వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఓపెన్ చేసి చూడాలని, గడువు లోపు అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..

రీఓపెన్ కేసులకు సంబంధించి 96 అర్జీలు రీఓపెన్ అయ్యాయని, అందులో పత్తికొండ ఆర్డీఓ వద్ద 35, సబ్ కలెక్టర్ ఆదోని వద్ద 27 ఉన్నాయని వాటిని నాణ్యతతో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి ఆర్డీఓ కర్నూలు వద్ద 18, పత్తికొండ ఆర్డీఓ వద్ద 12, సబ్ కలెక్టర్ ఆదోని వద్ద 10, వ్యవసాయ అధికారి వద్ద 2, జిల్లా రిజిస్ట్రార్, సివిల్ సప్లైస్ డిఎస్ఓ, డ్వామా వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్నాయని, వీటిని త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, ఇంఛార్జి డిఆర్ఓ బికె.వెంకటేశ్వర్లు, డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# జిల్లాలో ఈ నెల 30 వ తేదీ నుండి ఫిబ్రవరి 13 వ తేదీ వరకు నిర్వహించనున్న స్పర్శ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## జిల్లాను కుష్టు వ్యాధి రహిత జిల్లాగా చేయాలి

### జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా



**కర్నూలు పల్లె వెలుగు** ...జిల్లాలో ఈ నెల 30 వ తేదీ నుండి ఫిబ్రవరి 13 వ తేదీ వరకు నిర్వహించనున్న స్పర్శ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం సునయన ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ స్పర్శ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమానికి సంబంధించిన జిల్లా సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 30 వ తేదీన జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వారు కుష‘ వ్యాధిగ్రస్తులకు చేసిన సేవలను స్మరించుకుంటూ, స్పర్శ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామంలోనూ ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమిష్టి కృషితో జిల్లాను కుష్టు రహిత జిల్లాగా చేయాలని కలెక్టర్ తెలిపారు.

కుష్టు వ్యాధికి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, ప్రభుత్వ ఆస్పత్రుల్లో డయోగ్నసిస్, చికిత్స ఉచితంగా లభిస్తుందని కలెక్టర్ తెలిపారు.. ఆరోగ్య శాఖ సిబ్బంది ఇంటింటికీ తిరిగి సర్వే చేస్తున్నారని, కుష‘ వ్యాధి లక్షణాలు వెంటనే ఆరోగ్య సిబ్బందిని సంప్రదించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు..తొలి దశలోనే కుష్టు వ్యాధిని గుర్తించి, పూర్తి చికిత్స అందిస్తే, జబ్బును పూర్తిగా నయం చేసి అంగవైకల్యాలను నివారించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.. కుష‘ వ్యాధి సోకిన వారిపట్ల మేము ఎలాంటి వివక్ష ప్రదర్శించకూడదని, పూజ్య బాపూజీ ఆశించినట్లుగా సమాజంలో కుష‘ వ్యాధిగ్రస్తుల పట్ల వున్న వివక్షను, చిన్నచూపును తొలగించి, వారిని ప్రధాన జన జీవన స్రవంతిలోకి తీసుకురావడానికి అన్ని విధాలా కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు..

ఈ కార్యక్రమంలో జిల్లా కుష్టు, ఎయిడ్స్ %ం% టీబీ అధికారి డాక్టర్ ఎల్. భాస్కర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి. శాంతి కళ, జిల్లా న్యూక్లియస్ వైద్యాధి కారి డాక్టర్ జి మల్లికార్జున రెడ్డి, జి. విజయ ప్రకాష్, వై . సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి చావుకు నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి పదవి నుండి నారాయణను భర్త్ రఫ్ చేయాలి

**నంద్యాల ప్రతినిధి. జనవరి 27 . పల్లె వెలుగు** ):అనంతపురం నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న చరణ్ అనే విద్యార్థి మరణానికి కారణమైన నారాయణ సంస్థలను సీజ్ చేయాలని,, విద్యార్థి చావుకు నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి నారాయణను మంత్రి పదవి నుండి భర్రఫ్ చేయాలని . ఈరోజు నంద్యాల పట్టణంలో ఆత్మకూరు బస్టాండ్ సమీపంలోన పీడీఎస్యూ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగిందిఈ సందర్భంగా పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు రఫీ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేసే దానిమీద ఉన్న శ్రద్ధ విద్యార్థుల ప్రాణాలు కాపాడడం లేదు అని పేర్కొన్నారు. విద్యార్థి మరణానికి నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర మంత్రివర్గంలో నుండి నారాయణ కళాశాల యాజమాన్య నారాయణను మంత్రి పదవి నుండి భర్రపు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థి చావుకు కారణమైన నారాయణ కళాశాల యాజమాన్యాల పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే వందలాదిమంది విద్యార్థులు చనిపోయినప్పటికీ ఏ జిల్లాలో కూడా నారాయణ విద్యాసంస్థల పైన కేసు నమోదు కాలేదు .నారాయణ విద్యా సమస్యల యాజమాన్యులు లక్షల రూపంలో ఫీజులు దోపిడీ చేస్తున్నప్పటికీ కొంతమంది విద్యార్థులు తల్లితండ్రులు తమ విద్యార్థులు బాగుపడాలి ఎన్ని అప్పుల పాలైన ఫీజులు కడతామన్న ఆశతో విద్యా సంస్థలకు చేర్పిస్తే నారాయణ విద్యాసంస్థల యాజమాన్యులు విద్యార్థులకు విద్యను కాకుండా వాళ్ల బాడీలో కుటుంబ సభ్యులకు అప్పజెప్పుతున్నారని పేర్కొన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఈ సంఘటన పైన స్పందించి నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.. లేనిపక్షంలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలకు శ్రీకరం చుడతామని అవసరమైతే త్వరలో నారాయణ విద్యాసంస్థలను బందుకు పిలుపునిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు..కార్యక్రమం లో పీడీఎస్యూ జిల్లా ఉపాధ్యక్షులు షాహిద్ జిల్లా నాయకులు మధు కిరణ్, బాలాజీ హరి వంశీ రమణ వెంకట్ పొల్గొన్నారు.




# అన్న క్యాంటీన్ల వద్ద ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పాలి

### నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు





**కర్నూలు పల్లె వెలుగు** నగరంలోని అన్న క్యాంటీన్ల వద్ద ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు సూచించారు. సోమవారం వై.జంక్షన్ సమీపంలోని పరిమళ నగర్ అన్న క్యాంటీన్‌ను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్న క్యాంటీన్ల వద్ద ప్రతిరోజూ శుభ్రత పనులు చేపట్టాలని, పరిసరాల్లో మొక్కలు పెంచాలన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ మూడు పూటలా పేదలకు ఆహారం అందించాలని, మెనూ తప్పనిసరిగా పాటించాలని నిర్వాహకులకు సూచించారు.

# ఉత్తమ బిఎల్వోకు కమిషనర్ అభినందనలు



**కర్నూలు పల్లె వెలుగు** కర్నూలు నియోజకవర్గంలో బూత్ స్థాయిలో అత్యుత్తమ సేవలు అందించి, ఈ నెల 25న ఓటర్ల దినోత్సవం నాడు విజయవాడలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చేతులచే ప్రశంస పత్రం అందుకున్న 133వ పోలింగ్ కేంద్రం బిఎల్వో వినుకొండ ఈరమ్మను కర్నూలు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అభినందించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో కమిషనర్‌ను ఈరమ్మ కలిసి, తాను అందుకున్న ప్రశంస పత్రం, రూ.5,000/- నగదు, జ్ఞాపిక చూపించారు. సేవలను అభినందించిన కమిషనర్, ప్రతిభకు ఎప్పుడు గుర్తింపు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ ఎన్.చిన్నరాముడు, సూపరింటెండెంట్ సుబ్బన్న, క్లర్క్ జి.ఎం. శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు సంతృప్తి పొందేలా ఫిర్యాదులను పరిష్కరించాలి

## లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు పల్లె వెలుగు** ..ప్రజలు సంతృప్తి పొందేలా ఫిర్యాదులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు..పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఎట్ టు వ్యూ ఆప్షన్ కింద మండల సర్వేయర్, హాలహర్వి వద్ద 58 రోజులుగా దరఖాస్తును ఇంత వరకు ఓపెన్ చేసి చూడలేదని సంబంధిత సర్వేయర్ పై చర్యలు తీసుకోవాలని సర్వే ఎడి ని కలెక్టర్ ఆదేశించారు. అలాగే డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ కు సంబంధించిన దరఖాస్తు ఏడు రోజులుగా పెండింగ్ లో ఉందని, కార్మిక శాఖ లాగిన్ లో గత 15 రోజులుగా ఒక దరఖాస్తు ఇంతవరకు ఓపెన్ చేసి చూడలేదని, వచ్చే ఒకటి, రెండు అర్జీలు కూడా ఓపెన్ చేసి చూడకపోతే ఎలా కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. ఓర్వకల్లు తహశీల్దార్ లాగిన్ లో 49 రోజులుగా ఒక దరఖాస్తు పెండింగ్ ఉందని, డిసిసి బ్యాంకు సిఈఓ లాగిన్ లో 8 రోజులుగా ఒక దరఖాస్తు పెండింగ్ ఉందని త్వరితగతిన పరిష్కరించాలని, జెడ్ఎం ఎపిఐఐసి లాగిన్ లో 7 రోజులుగా ఒక దరఖాస్తు పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. లాగిన్ లో వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఓపెన్ చేసి చూడాలని, గడువు లోపు అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..

రీఓపెన్ కేసులకు సంబంధించి 96 అర్జీలు రీఓపెన్ అయ్యాయని, అందులో పత్తికొండ ఆర్డీఓ వద్ద 35, సబ్ కలెక్టర్ ఆదోని వద్ద 27 ఉన్నాయని వాటిని నాణ్యతతో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి ఆర్డీఓ కర్నూలు వద్ద 18, పత్తికొండ ఆర్డీఓ వద్ద 12, సబ్ కలెక్టర్ ఆదోని వద్ద 10, వ్యవసాయ అధికారి వద్ద 2, జిల్లా రిజిస్ట్రార్, సివిల్ సప్లైస్ డిఎస్ఓ, డ్వామా వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్నాయని, వీటిని త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, ఇంఛార్జి డిఆర్ఓ బికె.వెంకటేశ్వర్లు, డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పరిష్కార పురోగతిని అర్జీదారుడుకి తెలియజేయాలి

### నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 13 అర్జీలు



**కర్నూలు పల్లె వెలుగు** ...ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదులు పునరావ ృతం కాకుండా, సమస్యల పరిష్కార దశను ఎప్పటికప్పుడు అర్జీదారుడికి తెలియజేయాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 13 అర్జీలు వచ్చాయి. అర్జీదారుల సమస్యలు ఒక్కొక్కటిగా తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈ సత్యనారాయణ, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

**వచ్చిన విన్నపాల్లో కొన్ని..**

1. వెంకటరమణ కాలనీలో రోడ్ నెంబర్ 4లో పశువులను పెంచుకుంటూ, వ్యర్థాలను తన స్థలంలో వేస్తున్నారని స్థానికుడు లక్ష్మీపతి యాదవ్ ఫిర్యాదు చేశారు.
2. వాసవి నగర్ నందు మురుగు కాలువలు నిర్మించాలని స్థానికురాలు నజియా బేగం విన్నవించారు.
3. సుస్మితా నగర్ నందు పైప్‌లైన్‌ను తమ ఇంటి వరకు పొడిగించాలని స్థానికులు బి.హరిచంద్ర కోరారు.
4. బ ృందావన్ నగర్, నాగేంద్ర నందు సిసి రహదారులు, కల్వర్ట్ నిర్మించాలని స్థానికులు సంపత్ కుమార్, జగదీష్, అశోక్ రెడ్డి, సత్యనారాయణ కోరారు.
5. ప్రేమనగర్ నుండి జాతీయ రహదారి వరకు రహదారి విస్తరణ ప్రతిపాదనను రద్దు చేయాలని, అక్కడ జనసంచారం లేదని పట్టణ పౌర సంక్షేమ సంఘం అధ్యక్షుడు పుల్లారెడ్డి, స్థానికులు బి.రాజేశ్వర్ రెడ్డి, లక్ష్మి నారాయణ తదితరులు కోరారు.

## పాములపాడు లో బస్టాండ్ నిర్మించాలి-ప్రజా సంఘాలు



**పాములపాడు, జనవరి 27 పల్లె వెలుగు** పాములపాడు మండల హెడ్ క్వార్టర్లో బస్టాండ్ నిర్మించాలని మండల తహసిల్దార్ సుభద్రమ్మకు, డిప్యూటీ తాసిల్దారు పఠాన్ బాబుకు జాతీయ బీసీల కార్యదర్శి డాక్టర్ బత్తుల సంజీవరాయుడు ఆధ్వర్యంలో, పాములపాడు మండలంలోని 20 గ్రామాల నుండి ఆఫీస్ పనిమీద మహిళలు , వ ృద్ధులు ఇతర ప్రజలు వస్తుంటారు, బస్టాండ్ లేక బాత్రూంలు లేక నానా అవస్థలు మహిళలు పడుతున్నారు, కావున పాములపాడు లో బస్టాండ్ అవసరం ఉన్నదని ఆర్టిసి అధికారులు మరియు ప్రభుత్వ అధికారులు స్పందించాలని కోరారు, ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు రాయలసీమ అధ్యక్షులు అబ్రహం, కెవిపిఎస్ రాజు, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు రమణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మద్దులేటీ స్వామి శ్రీ మహా లక్ష్మమ్మ అమ్మ వార్ల హుండీ లెక్కింపు.



**బేతంచెర్ల జనవరి 27 పల్లె వెలుగు** శ్రీ మద్దులేటీ స్వామి దేవస్థానం నందు శ్రీ స్వామి అమ్మవార్ల హుండీలలో భక్తులు సమర్పించిన ముడుపులు కానుకలను సోమవారం లెక్కింపు చేశారు.ఉప కమిషనర్ %ు% దేవాలయ కార్య నిర్వహణ అధికారి ఎం రామాంజనేయులు, దేవా దాయ అదుకారి వి. గోపి దేవస్థానం సిబ్బందితో కలిసి హుండీల లెక్కింపు జరిగింది.జరిగిన 28 రోజులకు 16 లక్షల 26 వేల 154 రూపాయలు నగదు,14 గ్రాముల 464 మిల్లి గ్రాముల బంగారు, 344 గ్రాముల 593 మిల్లిగ్రాముల వెండి వచ్చింది. అలాగే శ్రీ మహాలక్ష్మమ్మ హుండీలో 3 లక్షల 34 వేల 834 రూపాయలు నగదు వచ్చినది మొత్తం గా 28 రోజులకు శ్రీ స్వామి అమ్మ వార్ల హుండీల లెక్కింపులో 19 లక్షల 60 వేల 998 రూపాయలు నగదు,13 గ్రాముల 464 మిల్లి గ్రాముల బంగారు,348 గ్రాముల 593 మిల్లి గ్రాములవెండి హుండీల లెక్కింపులో వచ్చినదని ఉపకమిషనర్ దేవాలయ కార్య నిర్వహణ అధికారి ఎం రామాంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వాహనదారులు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి



**సిరివెళ్ల జనవరి27. పల్లె వెలుగు** వాహనదారులు రోడ్డు నిబంధన లు పాటించాలని ఎస్సై పిరయ్య మాట్లాడుతూ సోమవారం మండల కేంద్రమైన సిరివెళ్లలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా సిరివెళ్ల గ్రామంలో హెల్మెట్ వాడకంపై పోలీస్ సిబ్బందితో పాటు అవగాహన ర్యాలీ నిర్వహించారు టూ వీలర్ల రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ మంది హెల్మెట్లు ధరించని వారు మ ృత్యువాత పడుతున్నారు, గాయలపాలు అవుతున్నారు. ఇంటి నుండి ద్విచక్ర వాహనంపై బయలుదేరే ముందు తమకంటూ ఒక కుటుంబం ఉందని, గుర్తుంచుకో ఏమైనా ప్రమాదం జరిగితే, తన కుటుంబానికి నష్టం జరుగుతుందనే విషయాన్ని గుర్తుచేశారు. ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా తప్పనిసరిగా హెల్మెట్ ధరించి సురక్షితంగా గమ్యం చేరుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ఖచ్చితముగా హెల్మెట్ ధరించాలని, లేనియెడల పోలీసులు వాహనదారులపై అపరాధ రుసుము విధిస్తామని, వాహనాలపై గల పాత చలానాలు చెల్లించాలని, లేనియెడల వాహనము సీజ్ చేయబడుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పిరయ్య , హెడ్ కానిస్టేబుళ్లు నరసింహ, కానిస్టేబుల్ శ్రీను, ప్రసన్న, భాష సచివాలయం మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు...

## వివోఏ లకు ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్ ను రద్దు చేయాలి.




**బేతంచెర్ల జనవరి 27 పల్లె వెలుగు** ప్రభుత్వం పొదుపు సంఘాల వివోఏల కిచ్చిన సర్ క్యులర్ ను రద్దుచేయాలని, ప్రభుత్వం బాకీ పడిన 6 నెలల వేతనాలు వెంటనే ఇవ్వాలని వివోఏల సమస్యలపై 27,28,29 తేదీలలో కలెక్టర్ కార్యాలయాల దగ్గర దీక్షలు జరుగునని,ఈ దీక్షా కార్యక్రమాలలో బుక్ కీపర్లు ఆందరూ పాల్గొని విజయ వంతం చేయాలని బేతంచెర్ల మండల వివోఏల సంఘం నాయకులు ఎన్.వెంకట రమణ,మధు శేఖర్ లు తెలిపారు. అనంతరం వివోఏ ల సమస్యలపై సోమవారం బేతంచెర్ల మండల తహసీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న గ్రీవెన్స్ లో సీఐటీయు ఆధ్వర్యాన వెలుగు ఏపిఎం మధుకు, వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వివోఏల సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, ఆదిలక్ష్మీ, లక్ష్మీ దేవి, మహాలక్ష్మి, మహేశ్వరమ్మ, లలితమ్మ, రమణ వెంకటేశ్వర్లు,తదితర వివోఏలు పాల్గొన్నారు.

## మృతికి సంతాపం తెలిపిన కోట్ల సుజాతమ్మ



**పల్లె వెలుగు జనవరి 27 డోన్** సీనియర్ తెలుగు దేశం పార్టీ నాయకులు ఖాజా హుస్సేన్ మ ృతికి సంతాపం తెలిపిన కోట్ల సుజాతమ్మ. డోన్ మండలం, యు.కొత్తపల్లె గ్రామానికి చెందిన ఖాజా హుస్సేన్ మరణించడంతో ఖాజా హుస్సేన్ గారి భౌతిక కాయాన్నికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## భారతీయ రజక విద్యా సేవా సంక్షేమ సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ





**నంద్యాల ప్రతినిధి. జనవరి 27 .పల్లె వెలుగు** నంద్యాల పట్టణంలోని విశ్రాంతి భవనంలో భారతీయ రజక విద్యా సేవా సంక్షేమ సంఘం నాయకులు ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ హాజరై నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు.అలాగే రజక సంఘం లో ప్రతిభ కనబరిచిన వారిని సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ రజక సంఘ నాయకుల అభివ ృద్ధి కోసం టిడిపి అనేక పథకాలను ప్రవేశపెట్టిందని వారి అభివ ృద్ధికి ఎల్లవేళలా సహకరిస్తామని వారు చెప్పినటువంటి సమస్యలను పరిష్కరించి , వారికి మా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో మద్దయ్య , నరసింహులు , రాము , రాజశేఖర్ , వెంకటేశ్వర్లు , పెద్దయ్య , పెద్ద ఓబులేసు , సుబ్బరాయుడు , మునలయ్య తదితరులు పాల్గొన్నారు.





## ప్రతి ధరఖాస్తును పరిష్కరిస్తాం

**కొత్తపల్లి: జనవరి 27 పల్లె వెలుగు** అధికారుల ద ృష్టికి వచ్చిన ప్రతి ధరఖాస్తును పరిష్కరిస్తామని తహసీల్దార్ ఉమారాణి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేధిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల నుంచి ప్రజలు అధికారుల ద ృష్టికి తీసుకువచ్చిన ప్రతి ధరఖాస్తును వెంటనే పరిష్కరించేందుకు క ృషి చేస్తామన్నారు. అందులోభాగంగానే 2 రైతులు ఆన్లైన్ పాసుబుక్కుల కోసం, 1 భూమి సర్వే కోసం, రెండు మరణ, జనన ద ృవీకరణ పత్రాల కోసం ధరఖాస్తులు వచ్చాయన్నారు. వీటిని వెంటనే పరిష్కరిస్తామన్నారు.

## కర్నూలు జిల్లాలో గురుకుల పాఠశాల విద్యార్థుల అపహరణ

**నంద్యాల రూరల్, జనవరి 27 పల్లె వెలుగు** కర్నూలు జిల్లా సి.బెళగల్ గురుకుల పాఠశాల విద్యార్థుల అపహరణ.. భోజన విరామంలో ఆడుకుంటున్న పిల్లలను అపహరించిన దుండగులు.. 6,7 తరగతుల విద్యార్థులు సూర్యతేజ, నవీన్‌ను అపహరించిన దుండగులు.. జీపులో వచ్చి చిన్నారులను ఎత్తుకెళ్లిన దుండగులు.. కుటుంబ కలహాలే కారణమని భావిస్తున్న పోలీసులు..

# ఉపాధి పనులు కల్పించి, వలసలను నివారి -మాల




**పాములపాడు దీనిని 27 పల్లె వెలుగు** :- పాములపాడులోని, సేవా భారతి (వై ఆర్ డి ఎస్) కార్యాలయం దగ్గర ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలకు వెంటనే పనులు కల్పించి, వలసలను నివారించాలని మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న డిమాండ్ చేశారు. ఈ సందర్భముగా మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కే.అంకన్న మాట్లాడుతూ ఈ సంవత్సరము కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు, వలస కార్మికులకు ఎటువంటి ఉపాధి పనులు కల్పించకపోవడంతో ఈ సంవత్సరము ఎన్నడూ లేని విధంగా,విపరీతంగా పిల్లా,పాపలతో సహా కుటుంబాలు, కుటుంబాలు వలసలు పోతున్నారన్నారు. మన దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు కావస్తున్న పేదరిక నిర్మూలన కోసం, వలస కార్మికుల పునరావసం కొరకు గతంలో కొన్ని ప్రభుత్వాలు కొన్ని పథకాలు అమలు చేసి క ృషి చేయడం జరిగిందని అన్నారు. అందులో ముఖ్యంగా దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ గరీబీ హటావో పథకాన్ని అమలు చేసి ఎస్సీ,ఎస్టీల కోసం ఇంటి స్థలాలు ఇచ్చి, బిల్డింగ్ లు కట్టించడం జరిగింది. ఉపాధి కొరకు సబ్సిడీ లోన్లు అన్ని కార్పొరేషన్లకు ఇవ్వడం జరిగింది. ప్రధాని మన్మోహన్ సింగ్ ఉన్న కాలంలో ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ కు ప్రత్యేక నిధులు కేటాయించి పేదల కాలనీలలో అభివ ృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా పేద ప్రజల, కార్మికుల వలసలను నివారించడానికి, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని 2005 సంవత్సరంలో లాంఛనంగా ప్రారంభించి, ఉపాధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. దీని కారణంగా ప్రతి కుటుంబానికి సంవత్సరంలో కనీసం వందరోజుల ఉపాధి హామీ పనులు పేదలకు కల్పించేవారని అన్నారు. ఉపాధి పనుల కోసం గ్రామపంచాయతీలో ఎవరైనా దరఖాస్తు చేసుకుంటే, ప్రభుత్వం 15 రోజులలోపు పనులు కల్పించాలని లేనిపక్షంలో వారికి కూలీలో సగం వేతనం చెల్లించాలని చట్టం-2005 కూడా చేయడం జరిగిందన్నారు. గత 12 సంవత్సరాలుగా కేంద్రంలో వచ్చిన బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో ఉన్న పోయిన వైసిపి ప్రభుత్వం, ఇప్పటి కూటమి (టిడిపి, జనసేన,బిజెపి) ప్రభుత్వం పేదరిక నిర్మూలన, వలస కార్మికుల అభివ ృద్ధి గాలికి వదిలేసిందన్నారు. ఈ కారణంగా 2019 కరోనా సమయంలో చాలామంది వలస కార్మికులు, పేదలు పనులు లేక ఆకలి చావులు చనిపోవడం జరిగిందని, అప్పట్లో లాక్ డౌన్ పెట్టడం వలన సొంత గ్రామాలకు పోవడానికి వాహనాలు లేక, రైల్వే పట్టాలపై నడిచివస్తూ రైళ్ల కింద, రోడ్లపై నడుస్తూ యాక్సిడెంట్లలో చాలామంది చనిపోవడం ఎంతో ఆవేదన కలిగిస్తున్న బాధాకరమైన సంఘటనలు అన్నారు. ఇప్పుడున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఉపాధి పనులు, ఇతర అభివ ృద్ధి పనులు పెట్టకపోవడంతో, కార్మిక శాఖకు ప్రత్యేక నిధులు కేటాయించకపోవడంతో, స్వయం ఉపాధి కొరకు నిరుద్యోగులకు కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ లోన్స్ ఇవ్వకపోవడంతో గతంలో ఎప్పుడు లేని విధంగా గత రెండు నెలలుగా చాలామంది పనుల కొరకు ఇతర ప్రాంతాలకు వలసలు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారితోపాటు చదువుకునే పిల్లలను తల్లిదండ్రులు వెంట తీసుకుపోయి, వివిధ పనులలో పెట్టడం వలన బాల కార్మికులుగా మారుతున్నారని అన్నారు. ఈ విధంగా వలసలు పోవడం వలన గ్రామాలు ఖాళీ అయి నిర్మాణుష్యంగా మారుతున్నాయన్నారు. కేవలము ఇండ్ల దగ్గర ఎటువంటి పని చేయలేని వ ృద్ధులు, వికలాంగులు మాత్రమే మిగులుతున్నారన్నారు. మా ఉమ్మడి కర్నూలు జిల్లాల్లో ఎన్నడు లేని విధంగా కోడుమూరు, ఆదోని,ఆలూరు, మంత్రాలయం, డోన్,అస్పరి,వంటి కరువు ప్రాంతాల నుండి ఎక్కువగా గుంటూరు,ప్రకాశం జిల్లా, ఒంగోలు వంటి ప్రాంతాలకు వెళుతున్నారని, ఈ విధంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ సంవత్సరం ఎక్కువ వెళు న్నారన్నారు. కనుక వెంటనే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక సర్వే చేసి, ఎవరైతే వలస కార్మికులు ఉన్నారో, ఎవరైతే పేదలు ఉన్నారో వారందరికీ ఉపాధి హామీ పనులు-అభివ ృద్ధి పనులు కల్పించాలని, నిరుద్యోగులకు స్వయం ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు పాములపాడు మండల అధ్యక్షుడు డి.శ్రీకాంత్, తదితర ప్రజా సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.

**ది కరూర్ వైశ్యా బ్యాంకు లిమిటెడ్**
KVB Karur Vysya Bank Smart way to bank
ఆళ్ళగడ్డ బ్రాంచ్, టి.బి.రోడ్, ఆళ్ళగడ్డ, నంధ్యాల జిల్లా, ఫోన్: 08519-222777

**బంగారు నగల వేలము ప్రకటన**

ఈ క్రింది ఉదహరించిన ఖాతాదారులు బంగారు నగలపై మా శాఖలో అప్పు తీసుకొని సకాలంలో తమ బకాయిలు చెల్లించని కారణంగా బ్యాంక్ నిబంధనలు ప్రకారం తేది 14.02.2025 అనగా శుక్రవారం సాయంత్రం 4.00 గం||లకు మా బ్రాంచ్ ఆవరణలో వేలం వేసి బాకీ వసూలు చేయబడునని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. షరతులు నిబంధనలు : 1) వేలంలో పాల్గొనదలచినవారు రూ.30,000/- (అక్షరాల ముప్పైవేల రూపాయాలు మాత్రమే ధరావత్తు కట్టి వేలంలో పాల్గొనవలెను.) ధరావత్తు కట్టి వేలంలో పాల్గొనవలెను. 2) హెచ్చు పాటదారుడు మొత్తం సొమ్ము అదేరోజు చెల్లించి ఆభరణములు పొందవలెను. 3) నగలు బరువునకు, నాణ్యతకు బ్యాంకు వారి హామీ ఏమాత్రం లేదు. 4) ఏ విధమైన కారణం చూపకనే వేలం షరతులు మార్చుకొనుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ, వేలం ఆపుటకు గానీ, రద్దు చేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 5) అడ్రస్ నిర్ధారించు ఆధార్ కార్డు కాపీని గాని, పాన్‌కార్డు కాపీని జతచేయవలెను. 6) ఈ ఖాతాదారులలో ఎవరైననూ మరణించిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకముగా తెలియపరచినట్లుగా భావించవలెను. 7) అప్పు వసూలు నోటీసు అందనివారు మరియు నోటీసులు తిరస్కరించినవారు ఈ ప్రకటన తుది నోటీసుగా భావించి వేలం తేదీలోగా సొమ్ము చెల్లించవలెను. 8) జి.ఎస్.టి. వర్తించును.

| వ. నెం. | ఖాతాదారుని పేరు మరియు చిరునామా | ఖాతా నెం. | తీసుకున్న ఋణము మొత్తము | బంగారం బరువు గ్రా॥లో |
|---|---|---|---|---|
| 4 | వేముల నాగార్జున, తండ్రి: చలపతి, డోర్ నెం.2-1-63, బిసి కాలనీ, ఆర్.కృష్ణాపురం, ఆళ్ళగడ్డ మండలం. | 4893952000041092 | 1,65,000/- | 59.70 |

తేది 14.02.2025 ప్రదేశం: ఆళ్ళగడ్డ సం/- బ్రాంచ్ మేనేజర్, ది కరూర్ వైశ్యా బ్యాంకు లిమిటెడ్, ఆళ్ళగడ్డ బ్రాంచ్

## సాయి కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్ నందు నూతన బ్యాచుల ప్రారంభం

**బేతంచెర్ల జనవరి 27 పల్లె వెలుగు** నంద్యాల జిల్లా పరిధిలోని బేతంచర్ల మండలంలో కంప్యూటర్ సాఫ్ట్వేర్ కోర్సులలో ప్రఖ్యాతి గాంచిన సాయి కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్ నందు ఫిబ్రవరి 2 తేదీ నుండి నూతన బ్యాచులు ప్రారంభం అవుతున్నాయి. ఎమ్మెస్ ఆఫీస్, డి.టి.పి, ఫోటోషాప్, తెలుగు, హిందీ, ఇంగ్లీష్ టైపింగ్, సీ -లాంగ్వేజ్, పైతాన్, ఫుల్ స్టాక్ డెవలప్మెంట్ వంటివి ప్రస్తుతం ఈ సాఫ్ట్వేర్ లు నేర్చుకున్న వారికి సాఫ్ట్వేర్ కంపెనీలలో ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కోర్సు పూర్తయిన తర్వాత ప్రముఖ కంపెనీలలో జాబ్ చేయడానికి వెసులుబాటు ఉంటుంది. ఆలస్యం చేయకుండా కోర్సులో చేరడానికి త్వరపడండి. వివరాలకు సాయి కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్, నియర్ భారత్ బేకరీ, పాత బస్టాండ్, బేతంచర్ల, 9603437726.

## నరసాపురం లో పూజలందుకున్న అహోబిలేశుడు..

### స్వామి వారి రాకతో గ్రామంలో నెలకొన్న పండుగ వాతావరణం..



**రుద్రవరం ప్రతినిధి జనవరి 27 పల్లె వెలుగు** అహోబిలం నరసింహస్వామి పారువేట ఉత్సవాలలో భాగంగా సోమవారం నాడు మండలంలోని నరసాపురం గ్రామంలో సోమవారం ఆయా తెలుపులపై కొలువుదీరిన ఉత్సవ మూర్తులకు భక్తులు అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. ఆదివారం రాత్రి తిమ్మన్నపల్లె గ్రామం నుంచి ఉత్సవ పల్లకి నరసాపురం గ్రామ సమీపంలోకి రాగానే గ్రామ పెద్దలు ఎదురుగా వెళ్లి ఉత్సవ పల్లకి స్వాగతం పలికారు. అనంతరం మంగళ వాయిద్యాలతో గ్రామంలోకి ఆహ్వానించారు. పారువేట సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. సోమవారం రాత్రికి స్వామి వారి పల్లకి ముత్తులూరు గ్రామం చేరుకుంది.



# ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలి





### డిటిసి శాంతకుమారి

**కర్నూలు పల్లె వెలుగు** ...ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ (డిటిసి) అన్నారు. సోమవారం రవాణా శాఖ ఆధ్వర్యంలో జి పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో 36వ రోడ్డు భద్రత మాసోత్సవాల లో భాగంగా కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సును కర్నూలు పోలీసులతో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతకుమారి మాట్లాడుతూ దేశంలో అత్యధిక ప్రమాదాలు అతివేగం వల్ల జరుగుతున్నాయన్నారు. ఏడాదికి సుమారు 1,50,000 మంది రోడ్డు ప్రమాదాల్లో మ ృతి చెందుతున్నారన్నారు. ఇందులో 44 శాతం 2 వీలర్ల వల్ల రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. మొత్తం ప్రమాదాల్లో 70% హైవేలపై జరుగుతున్నాయన్నారు. ఇందులో అత్యధికంగా యువకులే ఉన్నారన్నారు. ప్రమాదాల్లో తప్పు చేసిన వారే కాకుండా అమాయక ప్రజలు సైతం బలి అవుతున్నారన్నారు. ప్రతి ప్రయాణికుడు వాహనదారుడు వేగ పరిమితులను అనుసరించి డ్రైవింగ్ చేయాలని అన్నారు. హెల్మెట్ ను ధరించడం ద్వారా 40 శాతం పైబడి రోడ్డు ప్రమాదాల నుంచి ప్రాణాలు రక్షించుకోవచ్చు అన్నారు. మత్తు పదార్థాలు మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించినప్పుడే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని చెప్పారు. త్రిబుల్ రైడింగ్ బ్లూటూత్ హెడ్ ఫోన్స్ ధరించి డ్రైవింగ్ చేయడం, సరికాదన్నారు. తల్లిదండ్రులు పిల్లలపై ఎన్నో ఆశలు పెంచుకొని ఉంటారని, వినోదం కోసం చేసే చిన్న పొరపాటుతో బంగారు భవితవ్యం ఒక్కసారిగా ఆవిరి అయిపోతుందన్నారు. ఇది కన్నవారి కి కడుపు కోతను మిగులుతుందన్నారు. అంతేకాకుండా అమాయకులైన వారి ప్రాణాలను సైతం బలిగొంటుందన్నారు. ఆర్టీవో భరత్ చవన్ మాట్లాడుతూ ప్రతి 1000 కిలోమీటర్లలో రోజుకు 2000 మంది బాధితులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. జనాభాతో పాటు రోజురోజుకు వాహనాల సంఖ్య కూడా పెరుగుతోందని దానికి సమాంతరంగా ప్రమాదాలు కూడా పెరుగుతున్నాయి అన్నారు. రోడ్డు ప్రమాదాల్లో ఒకటిన్నర లక్ష నుంచి 1.60 లక్షల మంది చనిపోగా 5 లక్షల మంది గాయాల పాలవుతున్నారన్నారు. నగరంలో 25 వేల ఆటోలు, మోటార్ సైకిళ్ళు తిరుగుతున్నాయి అన్నారు. నిధానమే ప్రధానమని వాహనాలను వేగంగా నడపరాదని అన్నారు. చనిపోతే ఆ కొరతను ఏ ఒక్కరూ పూడ్చలేరు అన్నారు. ప్రమాదానికి గురైన వారిని కాపాడితే ప్రభుత్వం రూ 5000 రివార్డును ప్రకటిస్తుందన్నారు. ట్రాఫిక్ క్లియరెన్స్ కు పెద్ద ఎత్తున చర్యలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమానికి కళాశాల అడ్మినిస్ట్రేషన్ డీన్ బి వై మోహన్ అధ్యక్షత వహించగా ఎం.వి.ఐ లు సుధాకర్, నాగరాజా నాయక్, ట్రాఫిక్ సిఐ మనసురుద్దీన్ తాలూకా సిఐ శ్రీధర్, ఏ ఎం వి ఐ బాబుకిషోర్, కళాశాల విద్యార్థులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాల అభివృద్ధికి చర్యలు చేపట్టండి.

### కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 27 పల్లె వెలుగు**
నగరపాలక సంస్థ పరిధిలోని లోతట్టు ప్రాంతాలైన కొరమేనుగుంట, గొల్లవానిగుంటలలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అభివ ృద్ధి పనులు చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని అధికారులను కమిషనర్ ఎన్.మౌర్య ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని గొల్లవానిగుంట, కోరమేనుగుంట తదితర ప్రాంతాల్లో సోమవారం ఉదయం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పారిశుధ్య పనులతో పాటు దుకాణాల వద్ద చెత్త బుట్టల ఏర్పాటు, ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని, మురుగునీటి కాలువలు తదితరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాలైన కొరమేనుగుంట, గొల్లవానిగుంట ప్రాంతాల అభివ ృద్ధికి అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నీరు నిలవకుండా కాలువల ఏర్పాటు, పారిశుధ్య పనుల చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్లు వినియోగాన్ని తనిఖీ చేశారు. నగరంలో ప్లాస్టిక్ వినియోగం లేకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ.రమణ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి బాలాజి, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, తదితరులు ఉన్నారు.



## దోమల పై దండ యాత్ర

### వెంకటాపురం గ్రామంలో ఫాగింగ్.

**సిరివెళ్ల. పల్లె వెలుగు** మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో దోమలపై దండయాత్ర మొదలైందని వాడవాడల పాగింగ్ పొగ ద్వార దోమల ఉధ ృతి నియంత్రణకు ఉత్పత్తి నిర్మూలనకు తగిన చర్యలు చేపట్టినట్లు గ్రామ సర్పంచ్ కందుల మల్లేశ్వరి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది ఉప సర్పంచ్ శనిగ పెద్ద రమణారెడ్డి.తదితరుల సమక్షంలో సోమవారం ఫాగింగ్ ప్రక్రియను ముమ్మరం చేసినట్లు తెలిపారు. ఫాగింగ్ యంత్రాలతో దోమల నియంత్రణకు చర్యలు చేపడుతున్నట్లూ ఈఓ ఉమామహేశ్వరి. తెలిపారు. దోమలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రధమంగా ఫాగింగ్ చేస్తున్నామని, దోమల వ ృద్ధి చెందే డ్రైనేజీ కాలువలు ప్రధాన కూడల సమీపంలో ఉన్నటువంటి డంప్ ఏరియాలలో నీటి నిలువ ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాలలో యాంటీ లార్వా ఆపరేషన్లు చేపడుతున్నామని ఈఓ ఉమామహేశ్వరి .తెలిపారు.



# 16 వ రోజు పోలీసు కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహధారుడ్య పరీక్షలు.





## కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 415 మంది అభ్యర్థులు ఎంపిక.

కర్నూలు పల్లె వెలుగు ..పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లా కు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు కర్నూలు %ూూూూ% రెండవ బెటాలియన్ లో 16 వ రోజు దేహదారుడ్య పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.

ఈ దేహాదారుడ్య సామర్థ్య పరీక్షలను కర్నూలు జిల్లా ఇంచార్జ్ ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపియస్ దగ్గరుండి పర్యవేక్షించారు.

ఈ రోజు 738 మంది అభ్యర్థులు బయోమెట్రిక్ కు హాజరయ్యారు.

వీరికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు.అనంతరం వీరందరికీ ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు.

1600 మీటర్ల పరుగు పరీక్షలో 480 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.

100 మీటర్ల పరుగు పరీక్షలో 277 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.

లాంగ్ జంప్ లో 403 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.

కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 16 వ రోజు 415 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఇంచార్జ్ ఎస్పీ తో పాటు హోంగార్డు కమాండెంట్ సదరన్ రీజియన్ మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణ?మోహన్, డిస్పీలు, సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు ఉన్నారు.

# నంది పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ...



వెలుగోడు జనవరి 27 పల్లె వెలుగు నంది పత్రిక మరియు పల్లె వెలుగు 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు తహసిల్దార్ శ్రీనివాసులు. ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి. వారు మాట్లాడుతూ మంచి వార్తా కథనాలతో అందరి అభివృద్ధికి తోడ్పడుతూ చిరుకాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకోవడం చాలా మంచి విషయం అన్నారు దేశ జాతీయ అంతర్జాతీయ వార్తలు అందించడంలో దినపత్రికలది కీలక పాత్ర అన్నారు.

# విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారికి అనంతపురంలో జరిగిన సంఘటన కనపడలేదా లేక మీ క్యాబినెట్లో మంత్రి కళాశాలని మౌనం వహిస్తున్నారా?






ఎమ్మిగనూరు పల్లె వెలుగు

నారాయణ విద్యాసంస్థలపై యాజమాన్యాలపై క్రిమినల్ కేసులో నమోదు చేయాలి ఒక పేరుతో అనుమతి తీసుకొని ఇంకో పేరుతో విద్యాసంస్థలను నడుపుతున్న కార్పొరేట్ విద్యాసంస్థలు సీజ్ చేయాలి కాసులకు కక్కుర్తి పడుతున్న ఆర్ఐఓను సస్పెండ్ చేయాలి నారాయణ విద్యాసంస్థలలో ఫీజుతో సంబంధం లేకుండా ప్రతి విద్యార్థికి హాల్ టికెట్లు మంజూరు చేయాలి ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న చరణ్ మృతిపై సుమోటోగా కేసు తీసుకొని నారాయణ విద్యాసంస్థలపై కేసు నమోదు చేయాలి ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా ధర్నా

**అనంతపురం అర్బన్:** నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న చరణ్ అనే విద్యార్థి మృతికి కారణమైన నారాయణ కళాశాల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, కాసులకు కకృతి పడి నారాయణ విద్యాసంస్థలకు తొత్తుగా వ్యవహరిస్తున్న ఆర్ ఐ ఓ వెంకటరమణ నాయక్ ను సస్పెండ్ చేయాలని ఈరోజు ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరం కలెక్టర్ వినోద్ కుమార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందరరేగా ఐక్య విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి మరణించి మూడు రోజులు అవుతున్న నేటికీ విద్యాశాఖ మంత్రి కి ఈ సంఘటన కనపడలేదా లేక తన క్యాబినెట్లో మంత్రి కళాశాలని మౌనం పాటిస్తున్నారని మంత్రి నారా లోకేష్ గారిని ప్రశ్నించారు. కళాశాలలో జరిగిన సంఘటన సంబంధించి రూరల్ డిఎస్పి వెంకటేశ్వర్లు సార్ గారికి విద్యార్థి సంఘాలుగా కంప్లైంట్ ఇచ్చిన ఇంతవరకు కళాశాల యాజమాన్యాల పైన కేసునమోదు చేయలేదని తెలిపారు. విద్యార్థి చనిపోయిన తర్వాత కనీసం పోలీసు వారు రాకనే అక్కడ రక్తపు మరకలు అన్ని చెరిపి వేసినా కూడా వాళ్లపైన కేసులు నమోదు చేయకుండా ఉన్నారని పేర్కొన్నారు. జిల్లాలో నారాయణ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఒక విద్యా సంస్థ పేరుతో పర్మిషన్ తీసుకొని నారాయణ విద్యాసంస్థలు నడుపుతున్నప్పటికీ జిల్లాలో ఉన్న విద్యాశాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. నారాయణ విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవడానికి జిల్లా విద్యాశాఖ అధికారులు ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. రాష్ట్ర మంత్రివర్గంలో నారాయణ విద్యాసంస్థల యాజమాన్య కాబట్టి మీరు ఆ విద్యా సంస్థల పైన చర్యలు తీసుకోవడానికి భయపడితే తక్షణమే మీ పదవికి రాజీనామా చేసి వెళ్లిపోవాలని డిమాండ్ చేశారు.. ఇంటర్ ప్రాక్టికల్స్ పబ్లిక్ పరీక్షలు తొందరలో జరగబోతున్నాయి ఏ విద్యార్థికి కూడా ఫీజు పెండింగ్ ఉందని ఫీజుతో సంబంధం లేకుండా హాల్ టికెట్లు మంజూరు చేయాలని కోరారు. నారాయణ విద్యాసంస్థలలో ఫీజులు 5000 10,000 రూపాయలు పెండింగ్లో ఉన్నా కూడా విద్యార్థులను మరియు విద్యార్థుల తల్లిదండ్రులను మీరు కడితేనే కళాశాలలో ఉండండి లేకుంటే మీ పిల్లలను పిలుచుకొని వెళ్లండి అని భయపెడుతున్నారు. తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు కలెక్టర్ గారు ఈ సంఘటన పైన విచారణ జరిపి నారాయణ కళాశాల యాజమాన్యాల పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అదేవిధంగా ప్రభుత్వ నిబంధనలో పాటించకుండా నడుపుతున్న నారాయణ విద్యాసంస్థలు సీజ్ చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని ఈ సందరరేగా హెచ్చరించారు... కార్యక్రమంలో %ూ=% విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ ,ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి,ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి నరేష్ ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి పృథ్వి బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్ విద్యార్థి నిరుద్యోగ ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి వినోద్ కుమార్ ఏఐడీఎస్ఓ నాయకులు మహేష్ %ూ=ాఖ% నగర అధ్యక్షుడు కైలాష్,మల్లెల పవన్,వెంకట్,బాబా,ఇమ్రాన్ సాయి,శివ,సుహాస్,రాజు,

రాజేష్,అకాస్,వినోద్,ప్రకాశ్ ఐక్య విద్యార్థి సంఘం నాయకులు చందు వంశీ గిరి సాయి సిద్ధూ గిరి సోము పృద్వి జగదీష్, హేమంత్ లోహిత్ రోహిత్ బాబ్జాన్ ప్రశాంత్ కార్తీక్ వినయ్ సర్లే యశ్వంత్ సురేష్ తదితరులు పాల్గొన్నారు

# నిర్మాణాలు పూర్తయిన మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్లను సొసైటీ లకు అప్పగించాలి

**నిర్మాణంలో వివిధ దశల్లో ఉన్న ఎంపీఎఫ్‌సీ లను మార్చి నాటికి పూర్తి చేయాలి**

**నాబార్డ్ నిధుల ద్వారా రైతులకు ప్రయోజనం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**




కర్నూలు పల్లె వెలుగు ...నిర్మాణాలు పూర్తయిన మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్లను సొసైటీ లకు అప్పగించాలని,నిర్మాణంలో వివిధ దశల్లో ఉన్న ఎంపీఎఫ్‌సీ లను మార్చి నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు..సోమవారం సాయంత్రం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్స్ కి సంబంధించిన జిల్లా స్థాయి ఇంప్లిమెంటేషన్ కమిటీ (డీఎల్ఐసీ) సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు..

ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణంలో వివిధ దశల్లో ఉన్న ఎంపీఎఫ్‌సీ లను మార్చి నాటికి పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ మార్కెటింగ్ ఇంజనీరింగ్ అధికారిని ఆదేశించారు... చిన్న చిన్న నిర్మాణాలయినా ఎందుకు ఇంత ఆలస్యంగా జరుగుతోందని కలెక్టర్ మార్కెటింగ్ ఇంజనీరింగ్ అధికారిని ప్రశ్నిస్తూ వేగవంతంగా వీటిని పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు..23 పూర్తయినప్పటికీ కేవలం 11 మాత్రమే సొసైటీ లకు స్వాధీనం చేశారని, త్వరితగతిన మిగిలిన సెంటర్లను కోడ్ హ్యాండోవర్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..నాబార్డ్ నిధులను వినియోగించుకొని రైతులను ఆదుకునే విధంగా వినూత్న ఆలోచనలను చేయాలని మార్కెటింగ్,వ్యవసాయ,ఉద్యాన శాఖల అధికారులకు చెప్పానని, ఇంతవరకు అందుకు సంబంధించి ఎలాంటి ప్రతిపాదనలు రాలేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రెండు,మూడు ఎకరాల ఉన్న రైతులకు హార్వెస్టింగ్ కు సంబంధించి పరికరాలు ఇస్తే వ్యవసాయంలో ఉపయోగించి అభివృద్ధి పొందే అవకాశం ఉందన్నారు..గ్రామాలకు వెళ్లి రైతులతో మాట్లాడి, వారి సమస్యలు తెలుసుకుని, ఏ విధంగా వారికి ఉపయోగపడగలమో తెలుసుకొని, అందుకు అనుగుణంగా ప్రతిపాదనలు రూపొందించి రైతులను ఆదుకోవాలని కలెక్టర్ వ్యవసాయ మార్కెటింగ్ ఉద్యాన శాఖల అధికారులకు సూచించారు. నాబార్డ్ నిధులను వినియోగించుకొని మిర్చి, టమోటా, ఉల్లి, పత్తి తదితర పంటలు పండించే రైతులకు ఏ విధంగా సహాయం చేయవచ్చు, రైతులను ఏ విధంగా ఆదుకోవచ్చు అని వినూత్న ఆలోచనలతో ముందుకు రావాలని కలెక్టర్ వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు.. టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు ఎంతవరకు వచ్చింది అని కలెక్టర్ సంబంధిత అధికారిని అడిగి తెలుసుకున్నారు..సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిసిఓ రామాంజనేయులు, నాబార్డ్ డిడిఎమ్ సుబ్బారెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రామాంజనేయులు, మార్కెటింగ్ ఏడి తదితరులు పాల్గొన్నారు..



# వాహనదారులు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

**ద్విచక్ర వాహనం నడిపే వారు తప్పనిసరి హెల్మెట్ ధరించాలి**

**బైక్ ర్యాలీ నిర్వహించిన పోలీసులు**





రుద్రవరం ప్రతినిధి జనవరి27 పల్లె వెలుగు

వాహనదారులు తప్పనిసరిగా రోడ్డుభద్రతా నిబంధన లు పాటించాలని సోమవారం రుద్రవరం మండల కేంద్రంలో ఎస్ఐ వరప్రసాద్ ఆద్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్ నుండి పెద్దమ్మ గుడి మీదుగా హెల్మెట్ వాడకంపై పోలీస్ సిబ్బందితో పాటు అవగాహన ర్యాలీ నిర్వహించారు.

ద్విచక్ర వాహనదారులు రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ మంది హెల్మెట్లు ధరించని వారు మృత్యువాత పడుతున్నారని, హెల్మెట్ వాడితే తలకు గాయం తగలకుండా సురక్షితంగా ఉంటామని తెలిపారు.

ఇంటి నుండి ద్విచక్ర వాహనంపై బయలుదేరే ముందు తమకంటూ ఒక కుటుంబం ఉందని, గుర్తుంచుకోవలని, ఏమైనా ప్రమాదం జరిగితే, తన కుటుంబానికి నష్టం జరుగుతుందనే విషయాన్ని గుర్తుచేసుకోవాలని సూచించారు. ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా తప్పనిసరిగా హెల్మెట్ ధరించి సురక్షితంగా గమ్యం చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపితే అపరాధ రుసుము విధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పందికోన, వేదావతి ప్రాజెక్టుల పనులు పూర్తి చేయండి



**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పి మురళీ కృష?, ఆలూరు ఇంఛార్జ్ చిప్పగిరి లక్ష్మీనారాయణ డిమాండ్.**

**ప్రాజెక్టులను సందర్శించిన జిల్లా కాంగ్రెస్ బృందం**

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు** పందికోన, వేదావతి ప్రాజెక్టుల పనులను వెంటనే పూర్తి చేయాలని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, కోడుమూరు మాజీ ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మాజీ సభ్యులు పి మురళీక ృష? గారు డిమాండ్ చేశారు. సోమవారం కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం పందికోన రిజర్వాయర్ ను సందర్శించిన జిల్లా కాంగ్రెస్ బ ృందం కర్నూలు డిసిసి అధ్యక్షులు పి మురళీక ృష? గారు మాట్లాడుతూ పందికోన రిజర్వాయర్ నుండి రెండు లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలని కానీ ఇవ్వడంలేదని, రాయలసీమ ఉమ్మడి జిల్లాలైన కర్నూలు, అనంతపురం, చిత్తూరు, కడప జిల్లాలకు సాగునీరు, తాగునీరు ఇవ్వాలని కానీ అధికారులు అమలు చేయడం లేదని ఫిబ్రవరిలో నీటిని ఆపకుండా కరీఫ్ సీజన్ వరకు రైతులకు నీరు అందించి ఖరీఫ్ పంటలను ఆదుకోవాలని మురళీక ృష? గారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాయలసీమ జిల్లాల రైతులతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అలాగే ఆలూరు నియోజకవర్గం హాలహర్వి మండలం అమ ృతాపురం గ్రామంలో ఆలూరు కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ చిప్పగిరి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో వేదావతి రిజర్వాయర్ ప్రాజెక్టును కాంగ్రెస్ బ ృందం సందర్శించి పరిశీలించినది. ఈ సందఠరేగా మురళీక ృష? గారు మీడియాతో మాట్లాడుతూ వేదావతి ప్రాజెక్టు 2014లో అప్పటి టిడిపి ప్రభుత్వం శంకుస్థాపన చేసిందని 1800 కోట్లు ఆనాటి ప్రభుత్వం కేటాయించడం జరిగిందని, అనంతరం 2019 లో వచ్చిన వైసీపీ ప్రభుత్వం రివర్స్ టెండర్ పేరుతో 1600 కోట్లకు కుదించిందని ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన రైతులకు ఇంతవరకు నష్టపరిహారం అందలేదని, ప్రాజెక్టు పనులు శంకుస్థాపనకే పరిమితమైందని, పనులు నిలిచి పోయాయని ప్రస్తుతం ఉన్న టిడిపి ప్రభుత్వమే ఆనాడు వేదవతి ప్రాజెక్టు పనులు చేపట్టింది కనుక నిధులు కేటాయించి ఈ ప్రాంత రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వేదవతి ప్రాజెక్టు పూర్తయితే దాదాపు 196 గ్రామాల ప్రజలకు తాగునీరు, సాగునీరు అందుతుందని దాదాపు 8 టీఎంసీల నీరు ఎత్తిపోస్తే దాదాపు 1,50,000 ఎకరాలకు పైగా సాగునీరు పంటలకు అందించవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఈ బడ్జెట్ లోనైనా నిధులు కేటాయించి రైతులను, రైతు కూలీలను ఆదుకోవాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ డిమాండ్ చేస్తుందని లేదంటే ప్రాజెక్టు



పనులు పూర్తి చేయకపోతే రైతులు రైతు కూలీలు వలసలు పోవాల్సి వస్తుందని ప్రాజెక్టు పనులు పూర్తయితే రైతులు రైతు కూలీలకు వలసలు వెళ్లకుండా చేతినిండా పనులు ఉంటాయని కనుక త్వరలో ఈ పనులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అధికారులు తక్షణమే ప్రాజెక్టు పనులు ప్రారంభించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ డిమాండ్ చేస్తుందని లేనిపక్షంలో అఖిలపక్ష కమిటీ ఏర్పాటు చేసి ముఖ్యమంత్రిని కలిసి పనులు త్వరగా పూర్తి చేయాలని కోరుతామని లేదంటే రైతులు రైతు కూలీలు ప్రజల తరపున పందికోన వేదవతి ప్రాజెక్టు పనులు పూర్తయ్యే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని మురళీక ృష? గారు డిమాండ్ చేశారు. అనంతరం దేవనకోండ మండల అధ్యక్షులు నేలతలమర్రి వెంకప్ప మురళిక ృష? గారిని మరియు నియోజకవర్గాల ఇంఛార్జ్ లను పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గాల సమన్వయకర్తలు ఆలూరు చిప్పగిరి లక్ష్మీనారాయణ, ఎమ్మిగనూరు ఎం ఖాసిం వలి, ఆదోని నియోజకవర్గం జి రమేష్ యాదవ్, ఓబీసీ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, కాంగ్రెస్ పార్టీ హాలహర్వి, చిప్పగిరి మండలాల ఉపాధ్యక్షులు కరెంటు గోవిందు, విజయ్ కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు వినోద్ కుమార్, వీరాంజనేయులు మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 2 నెలల్లో యూనిట్లు వంద శాతం గ్రౌండింగ్ చేయండి

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**



**అమరావతి చీఫ్ బ్యూరో జనవరి 27 పల్లె వెలుగు** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచనలకు అనుగుణంగా బీసీ సంక్షేమ శాఖలో అమలు చేస్తున్న పథకాలను సకాలంలో అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలని, రాబోయే 2 నెలల కాలంలో బీసీ కార్పొరేషన్ ద్వారా అందజేసే యూనిట్లు వంద శాతం గ్రౌండింగయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఇటీవల రిటైరయిన బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్ స్థానంలో సత్యనారాయణను రాష్ట్ర ప్రభుత్వం నియమించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో సోమవారం బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందఠరేగా ఆయన రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందఠరేగా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న పలు పథకాల అమలు తీరు తెన్నులపై చర్చించారు. రాబోయే రెండు నెలల కాలం ఎంతో విలువైనదని, లబ్ధిదారులకు పథకాలు అందేలా చూడాలని అన్నారు. ముఖ్యంగా వివిధ స్వయం ఉపాధి పథకాల్లో భాగంగా రుణాలు త్వరితగతిన మంజూరు చేయించి, యూనిట్లు గ్రౌండయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటిలోనూ వ్యాపారవేత్తను తయారు చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్య సాధనలో భాగంగా కింది స్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుని, స్వయం ఉపాధి కింద యూనిట్లు వంద శాతం గ్రౌండింగయ్యేలా చర్యలు తీసుకోవాలని కార్యదర్శి సత్యనారాయణకు మంత్రి సవిత సూచించారు.

## పూర్తయిన 6 వేల ఇళ్లను ఫిబ్రవరి 1వ తేదీన గృహప్రవేశాలకు సిద్ధం చేయండి..

**గృహనిర్మాణ శాఖ అధికారులతో వీడియో కానారేన్స్ లో సమీక్షించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.**

**ఏలూరు చీఫ్ బ్యూరో,జనవరి,27:పల్లె వెలుగు** నంది పత్రిక రాష్ట్ర వ్యాప్తంగా ఫిబ్రవరి 1వ తేదీన చేపట్టనున్న లక్ష గ ృహాల ప్రవేశాల నేపథ్యంలో ఏలూరు జిల్లాలో 6 వేల ఇళ్ల లబ్దిదారులకు తాళం చెవులు అందించే గ ృహ ప్రవేశాలు కార్యక్రమాన్ని పటిష్ట కార్యాచరణతో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమ వారం స్థానిక కలెక్టర్ బంగ్లా నుంచి ఫిబ్రవరి 1వ తేదీన నిర్వహించే గ ృహప్రవేశాల కార్యక్రమం,ఇళ్ళ నిర్మాణ ప్రగతి గ ృహనిర్మాణ శాఖ అధికారులతో వీడియో కానారేన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ గత ఆరు మాసాల్లో జిల్లాలో చేపట్టిన ఇళ్ళ నిర్మాణ పనులకు సంబంధించి ఫిబ్రవరి 1న 6 వేల ఇళ్లకు సంబంధించి లబ్దిదారులకు తాళం చెవులు అందించాలని (గ ృహప్రవేశం) లక్ష్యం కాగా ఇంతవరకు 5,947 ఇళ్లు పూర్తిచేశారని, నెలాఖ రులోపు మిగిలిన ఇళ్లు పనులు కూడ యుద్ధప్రాదికపై పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా జనవరి నుంచి మార్చి త్రైమాసికంలో 7వేల ఇళ్లు పూర్తచేయాలనే లక్ష్యానికి అనుగుణంగా మార్చి నెలాఖరునాటికి వాటిని పూర్తి చేసేందుకు కార్యాచరణ అమలు చేయాలన్నారు. ఇందుకు స్వీయ లక్ష్యాలను నిర్ధేశించుకోవాలని కనీసం రోజుకు 116 ఇళ్లు పూర్తిచేసేలా మండలానికి 3 ఇళ్లు నిర్మాణం



పూర్తిచేసేందుకు సంసిద్ధం కావాలన్నారు. పూర్తయిన ఇళ్లతోపాటు స్టేజ్ కన్వర్షన్ నిర్మాణాలను పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా గ ృహనిర్మాణ శాఖ అధికారి జి.వి. సత్యనారాయణ, హౌసింగ్ ఇఇలు,డిఇలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డ్ ఎమినిటీ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్గానిక్ వర్మీ కంపోస్ట్ వాడడం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం: చీఫ్ బ్యూరో జనవరి 27 పల్లె వెలుగు** జిల్లా కలెక్టరేట్లో ప్రతి సోమవారం వర్మీ కంపోస్ట్ అమ్మకానికి ఉంచడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ చదవాడ నాగరాణి వర్మి కంపోస్ట్ అమ్మకం స్టాల్ ను ప్రారంభించారు. ఈ సందఠరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఆర్గానిక్ వర్మీ కంపోస్ట్ వాడడం వలన ఎన్నో లాభాలు ఉన్నాయన్నారు. ఈ కంపోస్టులో ఐదు రకాల సూక్ష్మ పోషకాలు ఉండడం కారణంగా పంటలు అధిక దిగుబడి వస్తుందన్నారు. వానపాములతో తయారైన ఈ ఎరువును పెరటి మొక్కలకు వినియోగించడం కారణంగా అధిక మొత్తంలో పువ్వులు, ఫల సాయం కూడా అందుకోవచ్చు అన్నారు. ఆర్గానిక్ ఎరువుల ద్వారా పండించిన కూరగాయలు, పండ్లతో ఎంతో ఆరోగ్యం చేకూరుతుందన్నారు. అలాగే ఎక్కువ మొత్తంలో అవసరమైన రైతులు పంచాయతీలోని వర్మీ కంపోస్ట్ ప్లాంట్స్ నుండి నేరుగా కొనుగోలు చేసి వినియోగించుకోవచ్చు అన్నారు. పంచాయతీల్లోని ఘన వ్యర్థ నిర్వహణ కేంద్రాల ద్వారా వర్మీ కంపోస్ట్ నాణ్యంగా తయారు చేయడం జరుగుతుందని, కిలో ఒక్కంటికి రూ.10/–లు చొప్పున స్టాల్ నిర్వాహకులు అమ్మకం జరుపుతున్నట్లు తెలిపారు. ప్రతి సోమవారం రొటేషన్ పద్ధతిలో రెండేసి పంచాయతీలు చొప్పున అమ్మకాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈరోజు విస్సా కోడేరు, ఉణుదుర్రు పంచాయతీల ఎస్ డబ్ల్యూ సి ప్లాంట్స్ నుండి తయారుచేసిన వర్మి కంపోస్ట్ ను స్టాల్ ద్వారా అమ్మకాలు చేపట్టడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బి.అరుణ శ్రీ, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ టెక్నికల్ కోఆర్డినేటర్ ఎన్.ఎడ్వర్డ్, రిసోర్స్ పర్సన్స్ విశ్వనాథం, కె.రామలక్ష్మి, పాండురంగారావు, తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షునిగా పగడం నాగరాజు మాదిగ



**నందికొట్కూరు జనవరి 27( పల్లె వెలుగు** గత రెండు రోజుల క్రితం నందికొట్కూరు రాయల్ ఫంక్షన్ హాల్ లో నందికొట్కూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల కార్యకర్తల సమీక్ష సమావేశంలో ఎమ్మార్పీ ఎస్ నందికొట్కూరు మండల అధ్యక్షునిగా బొల్లవరం గ్రామానికి చెందిన పగడం నాగరాజు మాదిగను ఎంపిక చేసినట్లు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులకు కేవీ రమణ మాదిగ, జిల్లా నాయకులు ప్రేమ్ రాజ్ మాదిగ, విజ్జి మాదిగలు తెలిపారు. ఈ సందఠరేగా నందికొట్కూరు మండల అధ్యక్షునిగా ఎన్నికైన పగడం నాగరాజు మాదిగ పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందక ృష? మాదిగ నాయకత్వంలో మాదిగ మాదిగ ఉపకులాల జరుగుతున్న అన్యాయం పై ఉద్యమిం చేందుకు నాకు దక్కిన బాధ్యత మండల అధ్యక్షుడు పదవి అని అందుకు గర్వంగా ఉందన్నారు. నాపై నమ్మకం ఉంచి నన్ను మండల అధ్యక్షునిగా ఎంపిక చేసిన సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు మరియు వివిధ గ్రామాల ఎంఆర్పిఎస్ నాయ కులు కార్యకర్తలకు వారు క ృతజ్ఞతలు తెలిపారు. జాతి ప్రయోజనాల కోసం జరిగే మాదిగ జాతి ప్రజలను చైతన్యం చేస్తూ ఉద్యమాలలో క్రియాశీలక ఉద్యమాలను చేపడతామని వారు వెల్లడించారు.

## పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకు పోరాటం ఆగదు.

**శ్రీనివాసులు సిపిఐ పట్టణ కార్యదర్శి.**




**నందికొట్కూరు జనవరి 27 పల్లె వెలుగు** అర్హులైన నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇచ్చేంతవరకు తమ పోరాటం ఆగదని , అర్హులైన ప్రతి పేదవాడికి ఇంటి స్థలము కేటాయించి ఇల్లు నిర్మించి ఇవ్వాలని సిపిఐ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోనే షికారి పేటలో సిపిఐ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు,మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి రజిత ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల కొరకు దరఖాస్తు నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మరియు ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం ఐదు లక్షలు మంజూరు చేయాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 3వ తేదీ న ఎమ్మార్వో కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లు లేని నిరుపేదలు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మహానంది దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీసీ మంత్రులకు ఆత్మీయ సత్కారం

**గుంటూరు చీఫ్ బ్యూరో జనవరి 27 పల్లె వెలుగు**

గుంటూరులో సోమవారం జరిగిన రాష్ట్ర బీసీ మంత్రుల ఆత్మీయ సత్కార కార్యక్రమంలో రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవితకేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కొలుసు పార్థసారథి, కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు రామానుజనేయులు, గల్లా మాధవి, శ్రావణ్ కుమార్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల సత్యనారాయణ, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, పలువురు బీసీ కార్పొరేషన్ చైర్మన్లు, నాయకులు ఆత్మీయ సత్కారం చేశారు ఈ సందఠరేగా మంత్రి సవిత మాట్లాడుతూ

అన్న ఎన్టీఆర్ తోనే బీసీలకు న్యాయం జరిగిందన్నారు.

ఎన్టీఆర్ సూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు బీసీలకు అన్నింటా అత్యధిక ప్రాధాన్యతమిస్తున్నారన్నారు

సీఎస్, డీజీపీ, టీటీడీ చైర్మన్ వంటి కీలక బాధ్యతలను బీసీలకు అప్పగించారన్న ఘనత మన ముఖ్యమంత్రి కెక్కిందన్నారు బీసీలను వ్యాపారులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఎంఎస్ఎంఈలు, బీసీ కార్పొరేషన్ ద్వారా యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి సవిత తెలిపారు బీసీలను రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేసిన ఘనత అన్న ఎన్టీఆర్ తో పాటు సీఎం చంద్రబాబుకే దక్కుతుందని మంత్రి సవిత కొనియాడారు



# రాష్ట్రాభివృద్ధిలో లోకేశ్ చెరగని ముద్ర

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**
**7 నెలల్లో రూ.6.33 లక్షల పెట్టుబడులకు ఒప్పందాలు**
**4 లక్షల మందికి ఉపాధి లబ్ధి**
**సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ దావోస్ పర్యటన విజయవంతం**
**త్వరలో పలు సంస్థల సీఈవోలు, ప్రతినిధులు రాక**
**ఉనికి కోసం జగన్ విమర్శలు : మంత్రి సవిత**

**అమరావతి చీఫ్ బ్యూరో జనవరి 27పల్లె వెలుగు** టీడీపీ యువ నాయకుడు, మంత్రి నారా లోకేశ్ నిర్వహించిన యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు తీసుకొచ్చిందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. రాష్ట్రాభివ ృద్ధికి మంత్రి లోకేశ్ చేస్తున్న క ృషి సతాలీతాలిస్తోందని, కేవలం ఏడు నెలల కాలంలో రూ.6.33 లక్షల కోట్ల విలువైన పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు ముందుకొచ్చారని తెలిపారు. దీనివల్ల నాలుగు లక్షలకు మందికి పైగా ఉపాధి లభించే అవకాశముందని తెలిపారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. మంత్రి నారా లోకేశ్ చేపట్టిన చారిత్రాత్మక యువగళం పాదయాత్రకు సోమవారంతో రెండేళ్లు గడిచిందన్నారు. ఏపీ రాజకీయ యవనికపై యువగళం పాత్ర చెరగని ముద్ర వేసిందని, రాష్ట్ర%% రాజకీయ చిత్రపటాన్ని మార్చేసిందని అన్నారు. రాష్ట్రంలోని 11 ఉమ్మడి జిల్లాల్లో 97 అసెంబ్లీ నియోజకవర్గాలు, 232 మండలాలు/మున్సిపాలిటీలు, 2,097 గ్రామాల మీదుగా 226 రోజులపాటు 3,132 కిలో మీటర్ల మేర యువగళం పాదయాత్ర సాగిందన్నారు. ప్రజల కష్టాలు వింటూ, కన్నీళ్లు తుడుస్తూ సాగిన యువగళం పాదయాత్ర ప్రజాచైతన్యంలతో సంపూర? విజయం సాధించిందని, గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకలించి వేసిందని తెలిపారు. రాయలసీమలో 48 డిగ్రీల మండుటెండల్లో సైతం మంత్రి లోకేష్ పాదయాత్రను ఆపలేదన్నారు. ఎండ, వాన, తుపానులను సైతం లెక్కచేయకుండా మంత్రి లోకేష్ పాదయాత్రను కొనసాగించారన్నారు.



**7నెలల్లో రూ.6.33 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు**

అధికారంలోకి వచ్చాక యువతకు అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తానని యువనేత, మంత్రి లోకేష్ ఇచ్చిన హామీ అమలుకు ప్రణాళికాబద్ధమైన క ృషి జరుగుతోందని మంత్రి సవిత తెలిపారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడు నెలల్లోనే రూ.6.33 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టడానికి ప్రముఖ కంపెనీలతో ఒప్పందాలు జరిగాయాన్నారు. వాటి వల్ల 4 లక్షలమందికి పైగా ఉద్యోగాలు కల్పించనున్నామన్నారు. మంత్రి నారా లోకేశ్ అవిశ్రాంత క ృషితో ఆర్సెలర్స్ మిట్టల్ %ఢ% నిప్పాన్ స్టీల్స్, గూగుల్, టిసిఎస్, వీడియోకాన్ వంటి కంపెనీలు రాష్ట్రానికి వస్తున్నాయన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి లోకేశ్ చేపట్టిన దావోస్ పర్యటన విజయవంతమైందన్నారు. రాబోయే కొద్ది రోజుల్లో పలు సంస్థలు, పరిశ్రమల సీఈవోలు, ప్రతినిధులు రాష్ట్రానికి రానున్నారన్నారు. ఏపీ బ్రాండ్ మరోసారి ఊపిరిపోసుకుందన్నారు.

**ఎన్నికల హామీలు నెరవేర్చుతున్నాం**

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి సీఎం చంద్రబాబు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. అన్న క్యాంటీన్లు ప్రారంభించామని, ఉచిత ఇసుక అందజేస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత 3 గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామని, జగన్ తీసుకొచ్చిన చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్టు రద్దు చేశామని తెలిపారు. రాజధాని అమరావతి, పోలవరం పనులు ప్రారంభించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రహదారులు నిర్మాణం చేపట్టామన్నారు. త్వరలో తల్లికి వందనం, రైతు భరోసా పథకాలు కూడా అమలు చేయబోతున్నామన్నారు. మెగా డీఎస్సీ నిర్వహణకు సిద్ధమవుతున్నామన్నారు. సూపర్ సిక్స్ పథకాలను వంద శాతం మేర అర్హులందరికీ అందచేస్తామన్నారు. బీసీ సంక్షేమ శాఖ ద్వారా ప్రతి ఇంటిలో ఒకరిని వ్యాపారవేత్తగా తీర్చిదిద్దే బ ృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని మంత్రి సవిత తెలిపారు.

**ఉనికి కోసమే జగన్ విమర్శలు**

కేవలం ఏడు నెలల కాలంలో ఎన్నో అభివ ృద్ధి కార్యక్రమాలు, పథకాలు అమలు చేసిన ఘనత సీఎం చంద్రబాబునాయుడికే దక్కుతుందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివ ృద్ధిని చూసి ఓర్వలేక జగన్, ఆయన పార్టీ నేతలు విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. వైసీపీ నుంచి వెళ్లిపోతున్న నాయకులను, కార్యకర్తలను అడ్డుకోలేక, తన ఉనికి కోసం లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని జగన్ పై మంత్రి సవిత విరుచుకుపడ్డారు.

## గీత కార్మికులకు కల్లు దుకాణాల దరఖాస్తులు ప్రకటించిన ప్రభుత్వం.



**ఆత్మకూరు జనవరి, 27 పల్లె వెలుగు** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రములోని కల్లుగీత కార్మికులకు మద్యం షాపులను రాయితీలపై దరఖాస్తులు చేసుకోవాలని గజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది. అందులో భాగంగా ఆత్మకూరు మున్సిపాలిటీ, కొత్తపల్లి మండలం, పాములపాడు మండలంల కు సంబంధించి

ఆత్మకూరు మున్సిపాలిటీకి 9వ నంబరు, కొత్తపల్లి కొత్తపల్లి మండలమునకు 10 వ నంబరు, పాములపాడు మండలమునకు 11వ నంబరు షాపులను కేటాయించడం జరుగుతుందని ఆత్మకూరు ఎక్సైజ్ సీఐ కిషోర్ కుమార్ తెలిపారు. రెండు లక్షల రూపాయలు డిపాజిట్ చెల్లించాలని, మొదటి సంవత్సరం 18 లక్షల రూపాయలు, రెండవ సంవత్సరం 30 లక్షల రూపాయలు ధరావతులు చెల్లించాలని, కాబట్టి ఆత్మకూరు డివిజన్లోని ఈడిగ గౌడ కులములకు చెందిన కల్లు గీత కార్మికులు ఆసక్తి కలిగిన వారు ఎవరైనా దరఖాస్తు చేసుకోవాలని, ఐదో తారీఖు దరఖాస్తుకు ఆఖరి తేదీ అని, ఆరో తారీకు పరిశీలన ఉంటుందని, ఏడవ తారీఖు షాపులు నంద్యాల జిల్లా కలెక్టర్ వారి ఆధ్వర్యంలో కేటాయిస్తారని ఎక్సైజ్ సీఐ కిషోర్ కుమార్ తెలియజేశారు.

## ఎదల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యతను ఇస్తున్నాం- మంత్రి కొలుసు పార్థసారథి

**ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 16 మందికి రూ. 6. 55 లక్షల ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి**



**నూజివీడు చీఫ్ బ్యూరో, జనవరి, 27పల్లె వెలుగు** రాష్ట్రంలోని పేదల ఆరోగ్య భద్రతకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యను ఇస్తున్నదని , ప్రతీ పేదవాడికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర గ ృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. నూజివీడులో క్యాంపు కార్యాలయంలో సోమవారం 16 మంది నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 6. 55 లక్షల రూపాయల చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందరరేగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతీ పేదవాడికి తమ ప్రభుత్వం అండగా ఉంది ఆదుకుంటుందన్నారు. ప్రమాదాలు, అనారోగ్యం కారణంగా వైద్య చికిత్సలు చేయించుకున్న నిరుపేదలకు సంబంధిత వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందిస్తున్నామన్నారు. నూజివీడు మండలంలో 8 మంది కి 4 లక్షల రూపాయలు, చాట్రాయి మండలంలో 6 గురికి 2. 16 లక్షలు, ఆగిరిపల్లిలో ఇద్దరికీ 57 వేల రూపాయలు చొప్పున అందించడం జరిగిందన్నారు. స్థానిక ప్రముఖులు అక్కినేని చందు,ముసునూరు రాజాబాబు, కాపా శ్రీనివాసరావు, పల్లి నాగరాజు, గొల్లి లక్ష్మీదేవి, శివలక్ష్మి, నాగమణి, పాశం నాగబాబు, ప్రభ ృతులు, పాల్గొన్నారు

## పోలీస్ స్టేషన్లో అభివృద్ధికి మౌలిక వసతులు ఏర్పాటుకు విశేష కృషి చేస్తా:

**శాసనసభ ఉపసభా పతి రఘురామకృష? రాజు**

**భీమవరం(కాళ్ళ) చీఫ్ బ్యూరో జనవరి 27, పల్లె వెలుగు** నియోజకవర్గ అభివ ృద్ధిలో పార్టీలకతీతంగా అందరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామక ృష?ంరాజు అన్నారు. కాళ్ల మండలం కాళ్ళకూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన కాళ్ల పోలీస్ స్టేషన్ భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో సోమవారం రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి రఘురామక ృష?ంరాజు, జిల్లా కలెక్టర్ సి.నాగరాణి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి సంయుక్తంగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందరరేగా ఉండి నియోజకవర్గంలోని పోలీస్ స్టేషన్ల అభివ ృద్ధికి, మౌలిక వసతులు ఏర్పాటుకు విశేష క ృషి చేస్తున్న శాసనసభ ఉప సభాపతి మరియు ఉండి నియోజకవర్గ శాసనసభ్యులు రఘురామక ృష? రాజుకు జిల్లా పోలీసు శాఖ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందరరేగా రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి రఘురామ క ృష?ంరాజు మాట్లాడుతూ నియోజకవర్గం అభివ ృద్ధిలో పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని కోరారు. నియోజకవర్గ అభివ ృద్ధి లక్ష్యంగా నిరంతరం పనిచేయడం జరుగుతుందని, ప్రజలకు మంచి చేకూర్చటమే ప్రధాన ధ్యేయం అన్నారు. నియోజకవర్గ అభివ ృద్ధి పనులకు అవరోధంగా ఉన్న ఆక్రమణల తొలగింపుతో ప్రస్తుతం కొంతమంది ఇబ్బందిపడిన రానున్న కాలంలో నియోజకవర్గ అభివ ృద్ధిని ప్రశంసించడంలో వారే ముందుంటారన్నారు. ఎవరిని నష్టపరచాలనేది మా ఉద్దేశం కాదని నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే రోల్ మోడల్ గా నిలిపేలా అభివ ృద్ధి చేయడమే లక్ష్యం అన్నారు. పోలీసు వ్యవస్థ ప్రజలకు భరోసాగా పనిచేసి ప్రజల మన్నలను పొందాలని ఈ సందరరేగా కోరారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ జిల్లా పోలీసు శాఖకు అన్ని విధాలుగా తోడ్పాటున అందిస్తున్న శాసనసభ ఉపసభాపతి రఘురామక ృష? రాజు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ నూతన భవన నిర్మాణానికి అవసరమైన అనుమతులు, నిధుల విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుని అతి స్వల్ప కాలంలో భవన నిర్మాణం పూర్తి కావడానికి సహకరించిన జిల్లా కలెక్టర్ సి.నాగరాణి కి క ృతజ్ఞతలు తెలిపారు. తమ సమస్యల పరిష్కారానికి పోలీస్ స్టేషన్ లకు వచ్చే ప్రజలతో స్టేషన్ అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను తెలుసుకుని చట్ట ప్రకారం వీలైనంత త్వరగా పరిష్కారానికి క ృషి చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ వి.భీమారావు, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, భీమవరం సబ్ డివిజన్ డిఎస్పీ రావూరి గణేష్ జయసూర్య, ఆకివీడు సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.జగదీశ్వర్ రావు, కాళ్ళ ఎస్సై ఎన్. శ్రీనివాస రావు, గ్రామ సర్పంచ్ సాదు శ్రీదేవి, ఎంపీపీ పెనుమత్స శిరీష, తహసిల్దార్, ఎంపీడీవో, ఎంపీటీసీ, జడ్పిటిసి, స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..





## విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

**-నెల్లూరు జిల్లా ఎస్పి జి.కృష? కాంత్**

**నెల్లూరు ప్రతినిధి. జనవరి 27 . పల్లె వెలుగు** :నెల్లూరు : సోమవారం నాడు ఉమేష్ చంద్ర కానారేన్స్ హాల్ నందు నిర్వహించిన 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 80 ఫిర్యాదులు స్వీకరించడం జరిగింది.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని జిల్లా ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించడం జరిగింది.అదేవిదంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధరరేగా జిల్లా ఎస్పీ జి. క ృష? కాంత్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో టౌన్ డి ఎస్పీ సింధు ప్రియ, మహిళా స్టేషన్ డీఎస్పీ రామారావు, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, ఎస్బి -2 సీఐ శ్రీనివాసరెడ్డి మరియు కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.










## నిరంజన్ ను క్షేమంగా తల్లిదండ్రులకుఅప్పజెప్పిన ఆత్మకూరు డి ఎస్పి

**రామాంజనేయ నాయక్ సిఐ రాము,**

**ఆత్మకూరు, ,జనవరి,27 పల్లె వెలుగు** ఆత్మకూరు పట్టణం నకు చెందిన నిరంజన్ అను యువకుడు గడచిన నాలుగు రోజుల క్రితం బెట్టింగ్ లలో 13 లక్షలు రూపాయలు పోగొట్టుకొని అప్పులు ఇచ్చిన వారినుండి ఒత్తిడి రావడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్యచేసుకుంటానని, 6పేజీల ఉత్తరం వ్రాసి ఇంటిలో పెట్టి,ఆత్మహత్య చేసుకుంటానని వెళ్లిపోయిన విషయం వార్తాపత్రికల ద్వారా అందరికీ తెలిసిన విషయమే. ఈ సంఘటనపై ఆత్మకూరు డిఎస్పి రామాంజనేయ నాయక్ సిఐ రాము, విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి నిరంజన్ విషయంలో జరిగిన సమాచారాన్ని పూర్తిగా విలేకరులకు తెలియజేయడం జరిగింది. ఈ సందరరేగా డిఎస్పి రామాంజనేయ నాయక్ మాట్లాడుతూ ఆత్మహత్య చేసుకుంటానని ఇంటి నుంచి వెళ్లిపోయిన నిరంజన్ ఆచూకీ కోసంఆత్మకూరు సి రాము పర్యవేక్షణలో పాములపాడు కొత్తపల్లి వెలుగోడు మండల సహకారంతో నిరంజన్ కేసు శోధిస్తున్న సమయంలో నిరంజన్ విజయవాడలో ఉన్నట్లుగా విజయవాడ పోలీసు అధికారుల నుండి సమాచారం అందడంతో విజయవాడ నుంచి నిరంజన్ ఆత్మకూరు తీసు కొని వచ్చి ఆత్మకూరు మండల తాసిల్దారు వారి ఎదుట హాజరు పరిచి విచారణ జరిపించి జరిగిన సంఘటన మొత్తం మండల తాసిల్దారు వారికి వివరించి తల్లిదండ్రులకు అప్పజెప్పడం జరిగిందని, తెలిపారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com